



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 86 | ది. 3-7-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 86 | Date : 3-7-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


# ఏపీ నుంచి అమలులోకి వీబీ జీ రామ్ జీ పథకం

- రైల్వే కోడూరు నుంచి పథకం ప్రారంభించిన కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎం
- వీబీజీ రామ్ జీ తో రాష్ట్రాలకు రూ.7.5 లక్షల కోట్ల కేంద్ర నిధులు
- ప్రతీ గ్రామ పంచాయితీకి ఏడాదికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు
- వీబీ జీ రామ్ జీ పోర్టల్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- వీబీ జీ రామ్ జీ పథకం భారం కాదు బాధ్యతన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద తోతాపురి మామిడి కొనుగోళ్లకు కేంద్ర మంత్రి హామీ
- పీఎం ఆవాస్ యోజన, పీఎం గ్రామీణ్ సడక్ యోజన కింద రూ.422 కోట్ల నిధుల పత్రం అందజేత







**తిరుపతి,జూలై 2 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం వీబీ జీ రామ్ జీ ఏపీ నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. ఈ చారిత్రక ఘట్టానికి తిరుపతి జిల్లా రైల్వేకోడూరు వేదికైంది. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్' పథకాన్ని ఏపీ నుంచి ప్రారంభించారు. దీంతో దేశవ్యాప్తంగా ఈ పథకం అమల్లోకి వచ్చింది. ముక్కవారిపల్లి గ్రామంలో రూ.4.55 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన మూడు పనుల్ని ముగ్గురు నేతలూ లాంఛనంగా ప్రారంభించారు. సామాజిక వర్షపు నీటి సంరక్షణ కుంట, మ్యాజిక్ డ్రెయిన్, మొక్కల పెంపకం కార్యక్రమాలను వీబీ జీ రామ్ జీ మిషన్ కింద తొలుత చేపట్టారు. ఈ పథకం కింద స్థానిక లబ్ధిదారులకు కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎంలు కలిసి వీబీజీ రామ్ జీ జాబ్ కార్డులను అందజేశారు. కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్ లు వీబీ జీ రామ్ జీ ప్రోత్సాహక గీతాన్ని ఆవిష్కరించారు. ఈ పథకం కింద సమాచార బుక్ లెట్, కంపెండియం ఆఫ్ ఆర్టికల్స్ ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విడుదల చేశారు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజివికా మిషన్ పోర్టల్ ను నేతలు ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.." వీబీ జి రామ్ జీ పథకం ఏపీలోని రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావటం చారిత్రాత్మకం. గతంలో నరేగా రాయలసీమ ప్రాంతం నుంచే ప్రారంభమైంది. ఇప్పుడు కూడా వీబీజీ రామ్ జీ పథకం ఇక్కడి నుంచే ఆవిష్కృతం అయ్యింది. కేంద్రం నుంచి రూ.7,700 కోట్లు, రాష్ట్రం మరో రూ.4 వేల కోట్ల వ్యయంతో వీబీజీ రామ్ జీ కింద పనులు చేపడతాం. రూ.11 వేల కోట్ల పైచిలుకు మొత్తంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారధ్యంలో ఈ పథకం కింద గ్రామాల రూపు రేఖలు మారతాయి. 125 రోజుల పని దినాలతో గ్రామీణ అభివృద్ధికి కావాల్సిన ఏ పనైనా చేపట్టేందుకు వీబీజీ రామ్ జీ కింద అవకాశం కల్పిస్తోంది. రహదారులు, డ్రైనేజీలు, కాలువలు ఇలా వేర్వేరు ఆస్తుల కల్పనకు ఆస్కారం ఉండేలా ఈ పథకం వినియోగిస్తాం. జియో ట్యాగింగ్, బయోమెట్రిక్ లాంటి సాంకేతికతతో పూర్తి పారదర్శకంగా ఈ పథకం నిర్వహిస్తాం. గాలేరు నగరి నుంచి కోడూరుకు నీళ్లు తీసుకువస్తాం, జలధార ద్వారా భూగర్భ జలాలను కూడా పెంచుతాం. రాష్ట్రాలు వ్యయం చేసేలా ఈ పథకం చేపట్టటం భారం కాదు బాధ్యత. 13,226 గ్రామాల్లో ఒకే మారు గ్రామసభలు పెట్టి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఘనత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కే దక్కింది. 7,000 కి.మీ. మేర సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 నీటి తొట్టెలు, 1.07 లక్షల ఫార్మ్ పాండ్లు, 1,373 కి.మీ మేర గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, 1.66 లక్షల ఎకరాల్లో పండ్ల తోటల సాగు జరిగింది. ఉపాధి హామీ పనుల నిమిత్తం 55.44 కోట్ల పని దినాలు కల్పించి, రూ.16,695 కోట్లు ఖర్చు చేశాశీ. ఈ ఏడాది 10 వేల కి.మీ. గ్రావెల్ రోడ్లు, 1,500 కి.మీ. సిమెంట్, బీటీ రోడ్లు, 500 కి.మీ. మేజిక్ డ్రైన్లు, లక్ష ఎకరాల్లో పండ్ల తోటలు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యంగా పొలాలకు వెళ్లే డొంక రోడ్లు కూడా జీ రామ్ జీ పథకం కింద నిర్మించవచ్చు". అని మ-ుఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**రెండేళ్లలో రాష్ట్రాన్ని నిలబెట్టాం..** జల్ జీవన్ మిషన్ సహా 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను గత పాలకులు నిర్వీర్యం చేస్తే వాటిని తిరిగి పునరుద్ధరించామని సీఎం అన్నారు. రూ.28 వేల కోట్లతో వివిధ పథకాలు చేపడుతున్నామని.. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి రెండేళ్లలో మాట నిలుపుకున్నామని వివరించారు.

# దేశానికి ఆదర్శంగా ఏపీ నిలుస్తుంది

- శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని ప్రారంభించిన మంత్రి నారా లోకేష్
- విద్య--పరిశ్రమల అనుసంధానంతో వర్క్-స్టడీ డ్యూయల్ మోడల్







**తిరుపతి,జూలై 2 (వార్తాప్రభ) :** శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని శ్రీసిటీలోని తాత్కాలిక క్యాంపస్‌లో రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్‌ఓకమ్యూనికేషన్స్, రియల్ టైం గవర్నెన్స్ మంత్రి నారా లోకేష్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐయూ గ్లోబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు, పాలకమండలి ప్రతినిధులు, పరిశ్రమ భాగస్వాములు పాల్గొన్నారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మంత్రి, అతిధులకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మన యువతకు అపారమైన సామర్థ్యం, ఆశయాలు ఉన్నాయని, వారికి అవసరమైన దల్లా ఉపాధి అవకాశాలతో నేరుగా అనుసంధానమైన విద్యావిధానం అన్నారు. ఈ కీలక సవాలుకు పరిష్కారం చూపే ప్రయత్నంలో ఆంధ్ర ప్రదేశ్ ముందంజలో ఉండటం గర్వకారణంగా ఉందన్నారు. ఎస్ఐయూ అమలు చేస్తున్నవర్క్-స్టడీ డ్యూయల్ మోడల్ కు శ్రీసిటీలోని బలమైన పారిశ్రామిక ఎకోసిస్టమ్ కీలకంగా నిలుస్తోందన్నారు. 31 దేశాలకు చెందిన 250కుపైగా కంపెనీలు వివిధ రంగాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. పరిశ్రమ, విద్యావ్యవస్థలను ఇంత సమగ్రంగా అనుసంధానించిన కేంద్రాలు దేశంలోనేకాక ప్రపంచ వ్యాప్తంగా కూడా చాలా అరుదు అని వ్యాఖ్యానించారు. ఎస్ఐయూలో విద్యార్థులు తాము విద్యను అభ్యసించే క్యాంపస్‌కు సమీపంలోనే ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలతో కలిసి నేర్చుకునే, పనిచేసే అవకాశాన్ని పొందనున్నారని పేర్కొన్నారు. నాలుగేళ్ల డిగ్రీ చదివిన విద్యార్థి, మొదటి సంవత్సరం నుండే వేతనంతో కూడిన ఇంటర్న్‌షిప్‌ల ద్వారా సంపాదించిన 2 సంవత్సరాలకు పైగా నిజమైన పరిశ్రమ అనుభవాన్నిసంపాదించి పట్టభద్రుడిగా బయటకు వస్తారని శ్రీసిటీఎడ్యుకేషన్ ఫౌండేషన్, ఎస్ఐయూ పాలకమండలి చైర్మన్ శ్రీనిరాజు పేర్కొన్నారు. దీనికితోడు, పరిశ్రమతో కలిసి రూపొందించిన పాఠ్యప్రణాళిక, విద్యార్థులకు అధిక ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు.

**వినూత్నవర్క్-స్టడీ డ్యూయల్ మోడల్ విద్యావిధానానికి ఎస్ఐయూ మార్గదర్శకత్వం :** భారతదేశంలో ప్రతివిద్యార్థి పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలతో పట్టభద్రుడై ఉపాధి అవకాశాలను పొందేలా రూపొందించిన వినూత్నవర్క్-స్టడీ డ్యూయల్ మోడల్ విద్యావిధానానికి ఎస్ఐయూ మార్గదర్శకత్వం వహిస్తోంది. భారత ఉన్నతవిద్య కీలక మలుపులో ఉన్నసమయంలో ఈ వినూత్నప్రయోగానికి శ్రీకారం చుట్టారు. దేశంలో ప్రతి సంవత్సరం 90 లక్షలకు పైగా విద్యార్థులు పట్టభద్రులవుతున్నప్పటికీ, వారిలో కేవలం 42.6 శాతం మంది మాత్రమే ఉపాధికి తగిన నైపుణ్యాలను కలిగి ఉన్నట్లు అంచనా. ఉద్యోగాలు పొందిన వారిలో సగానికిపైగా తమ అర్హతలకు తగని ఉద్యోగాల్లో పనిచేస్తుండగా, 80 శాతానికి పైగా సంస్థలు తగిన నైపుణ్యాల కొరతను ఎదుర్కొంటున్నట్లు వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితిని భారత్ ఎంప్లాయబిలిటీ అండ్జాబ్స్‌లెంజ్గా అభివర్ణిస్తున్నఎస్ఐయూ, ఈ సవాలుకు ఆచరణాత్మక పరిష్కారాన్నిఅందించాలనే లక్ష్యంతో ఈ మోడల్‌ను రూపొందించింది. ఎస్ఐయూ అమలుచేస్తున్నవర్క్-స్టడీ డ్యూయల్మోడల్‌లో విద్యార్థులు తమ సమయాన్నిమూడింట ఒకవంతు క్యాంపస్‌లో అకడమిక్విద్యను అభ్యసించేందుకు, మిగిలిన సమయాన్నిపరిశ్రమ భాగస్వామ్య సంస్థల్లో ఇంటర్న్‌లుగా పనిచేసేందుకు కేటాయిస్తారు. పరిశ్రమ భాగస్వామ్య సంస్థల్లో ఇంటర్న్‌షిప్నిర్వహిస్తున్నవిద్యార్థులకు తొలి సంవత్సరంనుంచే నెలకు కనీసం రూ.10,000 స్టైఫండ్ అందజేస్తారు. విద్యార్థులనైపుణ్యాలు, ఉత్పాదకత పెరుగుతున్నకొద్దీ స్టైఫండ్మొత్తాన్ని మరింత పెంచాలని పరిశ్రమ భాగస్వాములు భావిస్తున్నారు. దీంతో ఎస్ఐయూలో నాలుగేళ్ల డిగ్రీ పూర్తి చేసే విద్యార్థులు సుమారు రెండేళ్లకుపైగా వాస్తవ పరిశ్రమ అనుభవంతో పట్టభద్రులుగా బయటకువస్తారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను సొంతంచేసుకునేలా పాఠ్యప్రణాళికను పరిశ్రమ భాగస్వాములతో కలిసి రూపొందించారు. కృత్రిమమేధస్సు (AI) ఆధారిత పారిశ్రామికరంగంలో వేగంగా చోటుచేసుకుంటున్నమార్పులకు అనుగుణంగా పాఠ్యాంశాలను ప్రతిసంవత్సరం నవీకరిస్తూ, భవిష్యత్ ఉద్యోగానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు, సామర్థ్యాలను విద్యార్థులు పొందేలా చర్యలు తీసుకుంటున్నారు. వ్యవస్థాపకతను ప్రోత్సహించేదిశగా ఎస్ఐయూ తన క్యాంపస్‌లో 'స్టేషన్-ఎస్' పేరుతో ఇంక్యుబేషన్సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసింది. క్యాట్-ఐ వెంచర్క్యాపిటల్ఫండ్ అయిన స్టేషన్-ఎస్ఓజ్ఞానసర్కిల్వెంచర్స్సహకారంతో సుమారు 10 స్టార్టప్‌లు కార్యకలాపాలు ప్రారంభించాయి.

**ఈ ఏడాది నాలుగు కోర్సులలో అడ్మిషన్లు :** ఎస్ఐయూ 2026--27 విద్యాసంవత్సరానికి నాలుగు అండర్ గ్రాడ్యుయేట్ కార్యక్రమాలను అందిస్తోంది. బి టెక్ ఇన్ కంప్యూటర్సైన్స్ ఓ ఇంజనీరింగ్ (స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఓ ఏఐ), బి టెక్ ఇన్ అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్ (స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్), ఫైనాన్స్ ఓ అకౌంట్స్, డిజిటల్ మీడియా ఓ కమ్యూనికేషన్స్‌లో బి.బి.ఏ కోర్సులతో 2026--27 విద్యాసంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమయ్యాయి.


దేవదాయ ధర్మదాయ శాఖ

## శ్రీ విశ్వేశ్వరస్వామివారి దేవస్థానం కలవపూడి అగ్రహారం, కృష్ణాజిల్లా

### భూములను చెరువులుగా మార్చుకొనుటకు టెండర్ - కం బహిరంగ వేలం ప్రకటన

కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, కలవపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానమునకు చెందిన కల్వపూడి అగ్రహారంలో రీసర్వే నెం. 26/1లో య. 5-12 సెంట్లు పల్లం భూమిని శ్రీయుత కమీషనర్ దేవదాయ ధర్మదాయ శాఖ హైదరాబాదు వారి అనుమతి ఉత్తర్వులు ఆర్‌సి నెం. ఎల్ 1/19625/2016 తేది 26-8-2016 ప్రకారం సదరు భూమిని హెచ్చుపాటదారుడే తన స్వంత ఖర్చులతో చేపల చెరువుగా మార్చుకొని చేపలు పెంచి పట్టుకునే హక్కు నిమిత్తం ది. 6-7-2026 తేది సోమవారం ఉదయం 10:00 గంటలకు సదరు దేవస్థానం వద్ద ఈ క్రింది పేర్కొన్న షెడ్యూలు ప్రకారం దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండర్ కం బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు ఈ వేలంపాటలో పాల్గొనవచ్చును.

| వ. నెం. | భూమి ఉన్న గ్రామము | ఆర్.ఎస్. నెం. | విస్తీర్ణం య. సెం. | ధరావత్తు | వేలంపాట జరుగు స్థలము | కాల పరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1. | కలవపూడి అగ్రహారం | 26/1 | 5.12 | 50,000 | శ్రీ విశ్వేశ్వరస్వామివారి దేవస్థానం కలవపూడి అగ్రహారం వద్ద ఉ॥ 10 గం॥లకు | 5 సంవత్సరములు |

**కొన్ని ముఖ్యమైన షరతులు**

1. ఈ వేలం పాట దేవదాయ ధర్మదాయ చట్టం సెక్షన్ 62 ప్రకారం ఉన్నతాధికారుల ఉత్తర్వులకు లోబడి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త వారిచే జరుపబడును.
2. దేవస్థానమునకు ఏవిధమైన బకాయిలు ఉన్నవారు గాని, దేవస్థానంలో ఇతర ఎట్టి లావాదేవీలు ఉన్న వారు, వారి వారసులు గాని పాటలో పాల్గొనరాదు.
3. ప్రతి పాటదారుడు పాటకు ముందుగా తమ స్థితిగతులను తెల్పుతూ స్థిరాస్తులకు సంబంధించి దస్తావేజులు, పట్టాదారు పాసుపుస్తకములు పాటకుముందు దాఖలుచేసి ధరావవత్తు చెల్లించవలెను. మరియు ఆధార్ కార్డు లేదా ఏదైనా నివాస ధృవీకరణ పత్రం నకలు దాఖలు చేసి పాటలో పాల్గొనవలెను.
4. పాటలో పాల్గొనదలచిన ప్రతి పాటదారుడు పాటకు ముందుగా రూ.50,000/- ధరావత్తు చెల్లించి పాల్గొనవలెను. పాట అయిన వెంటనే హెచ్చుపాటదారు పాడిన మొత్తంలో 1/2 వ వంతు పాట మొత్తం హామీగా చెల్లించే నిర్ణయం. మిగిలిన 1/2 సొమ్ము డిపార్టుమెంటు వారినుండి ఆమోదపు ఉత్తర్వులు వచ్చిన వెంటనే చెల్లించే నిర్ణయం.
5. హెచ్చుపాటదారు సదరు భూమిని తన స్వంత ఖర్చుతో చెరువులు తవ్వుకునే నిర్ణయం. భూమిలో ఉన్న మట్టిన నాలుగు వైపుల గట్టులకు మాత్రమే ఉపయోగించవలెను. బయటకు తోలరాదు.
6. పాటదార్ల సమక్షంలో ముందుగా టెండర్ తెరచి టెండర్ హెచ్చు మొత్తం నుండి పాట ప్రారంభించబడును, టెండర్ దాఖలు చేయుటకు ఆసక్తి గలవారు టెండర్ ఫారంను దేవస్థాన కార్యాలయము నుండి తీసుకొని ది. 6-7-2026వ తేదీ మధ్యాహ్నం 2:00 గంటలలోపు రూ.50,000/- శ్రీయుత వంశపారంపర్య ధర్మకర్త, శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానం కల్వపూడి అగ్రహారం పేరున డి.డి. జతపరచి సీలువేసి దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్తకు అందించవలెను.
7. సదరు భూమిని చేపల చెరువుగా మార్చుకొనుటకు అవసరమైన అనుమతి ఉత్తర్వులను సంబంధిత శాఖల నుండి హెచ్చుపాటదారుడే పొందవలెను.
8. హెచ్చుపాటదారుడు బహిరంగ వేలం ముగిసిన నాటి నుండి 120 రోజులలోపు డిపార్ట్మెంట్ నుండి అన్ని అనుమతులు పొంది చేపల చెరువు త్రవ్వటకు భూమిని స్వాధీనం చేసుకొనవలెను. లేనిచో హెచ్చుపాటదారుడు బహిరంగ వేలం పూర్తి అయిన పిదప చెల్లించిన హెచ్చుపాటలోని 1/2 వంతు సొమ్ము దేవస్థానమునకు జమచేసుకొని అట్టి భూమికి తిరిగి బహిరంగ వేలం నిర్వహించబడును.
8. హెచ్చుపాటదారుని పేర పాట కొట్టివేయబడిన వెంటనే ఏ కారణం చేతనైన హెచ్చుపాటదారుడు పాట కాలమందు పాట షరతులకు విరుద్ధంగా ప్రవర్తించినను లేక హామీ సొమ్ము చెల్లించకపోయినను తాను చెల్లించిన ధరావత్తు సొమ్మును అపరాధం క్రింద శ్రీ స్వామిపేర జమచేసి సదరు భూమిని వెంటనే వేలంపాట పెట్టబడును.
9. ఈ వేలం పాటను ఏ కారణం చెప్పకుండా వాయిదా వేయుటకు, పాట షరతుల యందు మార్పులు చేయుటకు సంస్థ వంశపారంపర్య ధర్మకర్త వారికి అధికారం కలదు.
10. మిగతా పాట షరతులు పాట కాలమందు తెలియజేయబడును. మరియు మిగిలిన వివరములకు దేవాలయ కార్యాలయం నందు మరియు సెల్ నెం. 9505145670 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చును.

కలవపూడి అగ్రహారం
26-6-2026

ఇట్లు
**వంశపారంపర్య ధర్మకర్త**
**శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానం**


# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఉద్యోగుల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేయండి.
- జేపసి జిల్లా చైర్మన్ డిఎస్ఎన్ రెడ్డి
- ఎంపీ కేశినేని శివనాథ్‌కు వినతి పత్రం అందజేత.



**విజయవాడ,జూలై 2 (వార్తాప్రభ) :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (ఏపీ జేఏసీ) జిల్లా నాయకులు గురువారం విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని)ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా జేఏసీ చైర్మన్ డి. సత్యనారాయణ రెడ్డి నేతృత్వంలో ఎంపీని కలిసిన నాయకులు ఉద్యోగుల ప్రధాన సమ-స్యలను వివరించారు. పీఆర్సీ కమిటీని వెంటనే నియమించి మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని, హెల్త్ కార్డుల వ్యవస్థను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, సరెండర్ లీవ్, పీఆర్సీ, డీఏ బకాయిలను విడుదల చేయాలని కోరారు.


# ఇంటి రిజిస్ట్రేషన్ దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా, కైకలూరు మండలం, ఆటపాక గ్రామం, జాన్‌పేట, డోర్ నెం. 1/99 నివాసి నేలపాటి యాకోబు గారి భార్య నేలపాటి సువార్త (ఆధార్ నెం. 2226 2753 5529) గారికి చెందిన 115 చదరపు గజాల ఇంటి రిజిస్ట్రేషన్ అసలు దస్తావేజులు 01-07-2026 తేదీన ఏలూరు నుండి కైకలూరుకు ఆటోలో ప్రయాణిస్తుండగా "శ్రీపర్రు -- కైకలూరు" మధ్య మార్గంలో పడిపోయినవి

**ఆస్తి వివరాలు :** సర్వే నెం.: 153/1A, ఆర్.ఎస్. నెం.: 153/1A, అసెస్‌మెంట్ నెం.: 1257, డాక్యుమెంట్ నెం.: 5317/2023 పై అసలు ఇంటి రిజిస్ట్రేషన్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల దయచేసి వెంటనే క్రింది మొబైల్ నంబర్‌కు సమాచారం అందించగలరు.

ఇట్లు :
**నేలపాటి సువార్త**
**డోర్ నెం. 1/99, జాన్‌పేట,**
**ఆటపాక గ్రామం, కైకలూరు మండలం,**
**ఏలూరు జిల్లా. సెల్ : 81212 60106**


# యువతరం ఉద్యోగులకు స్ఫూర్తిదాయకులు డాక్టర్ బత్తుల అప్పారావు







**అమరావతి,జూలై 2 (వార్తాప్రభ) :** యువతరం ఉద్యోగులకు స్ఫూర్తిదాయకులు డాక్టర్ అప్పారావు యాదవ్ అని ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగ సంఘ నేతలు పేర్కొన్నారు. మందడం,ఎల్. ఏ. రెసిడెన్సీలో ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జలవనరుల శాఖ సహాయ కార్యదర్శిగా పదవీ విరమణ పొందిన ఏపీ సచివాలయ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డా. బత్తుల అప్పారావు ఆత్మీయ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా నిబద్ధతతో అంకితభావంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సెక్రటేరియట్ హైదరాబాద్ లో, ఆంధ్ర ప్రదేశ్ నూతన సెక్రటేరియట్ అమరావతిలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ బత్తుల యాదవ్ ఉన్నతాధికారులతో, సహా అధికారులతో, చిరు ఉద్యోగులతో అందరి వారీగా నిలిచారన్నారు. వారి సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో క్రమశిక్షణ నిబద్ధత బాధ్యతాయుత సేవాభావం మాత్రమే కాక ఉద్యోగ సంఘ నాయకునిగా ఉన్నతంగా నిలిచారన్నారు. వారి అనుభవం,, సేవలు తమకు చిరస్థాయిగా మార్గదర్శకంగా నిలుస్తాయని ఉద్యోగులు పేర్కొన్నారు. హైదరాబాద్ లో గాని ఆంధ్రప్రదేశ్ -అమరావతిలో కానీ బీసీ ఉద్యోగుల సంఘం నాయకులుగా బీసీ వర్గాలకు డాక్టర్ బత్తుల అప్పారావు అండగా విధానం తమకు స్ఫూర్తిదాయకమని ఎంప్లాయిస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు దామెనబోయిన వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి. ఈ. కంబాల శేషు యాదవ్,ఎస్.ఓ. బొల్లిగర్ల రమేష్ యాదవ్, ఒట్టూరు మురళీ యాదవ్, పళ్ళెం రామకృష్ణ యాదవ్, బొంత శ్రీనివాసులు యాదవ్, నెరుసు వెంకటేశ్వర రావు యాదవ్, హోం డిప్యూటీ సెక్రటరీ ఇందిరా యాదవ్, అసెంబ్లీ ఎస్.ఓ. శశికళ , గొంటి శేఖర్ , రాజేంద్ర ప్రకాష్, విజయ్ భాస్కర్, రమణ యాదవ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ అప్పారావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తనకు జరిగిన సన్మానానికి డా. అప్పారావు ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో బీసీ సంఘీయుల అభివృద్ధికి శక్తి మీర కృషి చేస్తానని పేర్కొన్నారు. బిసి వర్గాలకు యాదవ జాతి అభివృద్ధికి అండగా నిలిచిన అజాతశత్రువుగా, అందరివాడిగా, ఆత్మీయ నాయకునిగా నిలిచిన డా. అప్పారావు సేవలు చిరస్మనీయమని, వారి జీవితం ఆయురారోగ్యాలతో ఆనంద ఉత్సవాలతో బీసీ సంఘాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, నగర యాదవ సంఘ ప్రముఖులు అంబటి వెంగయ్య యాదవ్ పేర్కొని, ఘనంగా సత్కరించారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారినీ దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర



**హనుమాన్ జంక్షన్,జూలై 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు భూగర్భ శాస్త్రం మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఈ రోజు శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రివర్యులకు ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు మరియు అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక అర్చనలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, శాంతి, సుభిక్షం, రైతుల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పూజలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు మంత్రివర్యులకు స్వామివారి తీర్థప్రసాదాలు, అభయాంజనేయ స్వామి ఫోటో, శేషవస్త్రం అందజేసి వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర ఆలయ విశిష్టతను కొనియాడుతూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ట్రస్ట్ బోర్డు చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు మరియు ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వి క్యూబ్ ఫౌండేషన్ ఉచిత నోట్‌బుక్స్ పంపిణి



**పెడన,జూలై 2 (వార్తాప్రభ) :** విద్యే సమాజ ప్రగతికి పునాది అనే సంకల్పంతో వి క్యూబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి క్యూబ్ ఫౌండేషన్ అధినేత పామర్తి వీర రాఘవులు మోదుగుమూడి అంకాల రావు ఎం ఈ ఓ --2 హరినాథ్ మండల ప్రత్యేక ఆహ్వానితుడు రాజులపాటి అచ్యుత్ రావు కుదూరు గ్రామ మాజీ సర్పంచ్ కాగిత శ్రీహరి ఎంపీపీఎస్ హెచ్.ఎం. ఎన్. జయలక్ష్మి, ఉపాధ్యాయులు ఎన్. వసంత లక్ష్మి కుమార్ ఎస్ ఎం సి చైర్మన్ అనగాని కోటేశ్వరమ్మ పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులకు అండగా నిలుస్తూ విద్యా సేవను నిరంతరం కొనసాగిస్తున్న వి క్యూబ్ ఫౌండేషన్ సేవలను అభినందించారు కార్యక్రమంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## తిరువూరు 9వ సచివాలయాన్ని తనిఖీ చేసిన కమిషనర్ కే మనోజ్



**తిరువూరు,జూలై 2 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని 9వ సచివాలయాన్ని మున్సిపల్ కమిషనర్ కే మనోజ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు తీరును ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది చేస్తున్న వారి పనితీరును కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలు, సిబ్బంది హాజరు వివరాలను స్వయంగా పరిశీలించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం లక్ష్యాలకు అనుగుణంగా సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వహించాలి. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె తెలిపారు

## ఘంటసాల కచేరోత్సవంలో... ఎస్ వి రంగారావు జయంతోత్సవం.

**ఘంటసాలజఅవనిగడ్డ,జూలై 2 (వార్తాప్రభ) :** గాయక ఘంటసాల వారి 60 సంవత్సరాల కచేరి ఉత్సవంలో భాగంగా ఈనెల 3వ తేదీన విశ్వనట చక్రవర్తి యెస్ వి రంగారావు108వ జయంతిని నిర్వహస్తున్నట్లు ఘంటసాల కళాసమితి అధ్యక్ష కార్యదర్సులు ఘంటసాల కృష్ణ మోహన్, పోతన వెంకటేశ్వరరావు తెలిపారు.ఘంటసాలలోని శ్రీ జలధీశ్వర స్వామి దేవాలయ ఆవరణలో జరుగు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన ప్రముఖ గాయకులు వి ఆర్ కె ఫణి, యస్ ఇందిర, ఘంటసాల వెంకటేశ్వరరావులచే గాన కచేరి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 2 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని వారు వివరించారు.

## ఎస్ వి పల్లి లో వికసిత్ భారత జి రామ్ జి పనులు ప్రారంభం



**పెడన,జూలై 2 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్తగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జి రామ్ జి పథకం ను గురువారం నాడు పెడన మండలం ఎస్ వి పల్లి గ్రామంలో ప్రారంభించారు. జడ్పీటీసీ అర్జా నగేష్ తో పాటు మండల టీడీపీ అధ్యక్షులు శలపాటి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ ఈ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు యరగని వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య తో పాటు నైపుణ్యాలు కూడా జీవితంలో విజయానికి అవసరం

● ఈషా కాలేజ్ ఆఫ్ కామర్స్ లో జరిగిన మోటివేషన్ క్లాసులో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంప నాగేశ్వరరావు ● ఉద్యోగ అవకాశాలు పొందాలంటే ర్యాంకులు, మార్కుల కన్నా కమ్యూనికేషన్ స్కిల్స్ ముఖ్యం ● ఈషా కాలేజ్ ఆఫ్ కామర్స్ చైర్మన్ సంకినేని గోపీచంద్






**విజయవాడ,జూలై 2 (వార్తాప్రభ) :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో కళాశాలల్లో మార్కులు, ర్యాంకులే ధ్యేయంగా విద్యార్థులపై ఒత్తిడితో కూడిన విద్యను నేర్పిస్తున్న తరుణం లో విద్యార్థులకు ఒత్తిడిని తగ్గించేందుకు, అదేవిధంగా ఒత్తిడి లేకుండా చదివేందుకు అవసరమైన మోటివేషనల్ కార్యక్రమాన్ని విజయవాడ మాచవరం లోని "ఈషా కాలేజ్ ఆఫ్ కామర్స్ కళాశాల"లో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సరదాగా తనదైన శైలిలో స్ఫూర్తి దాయకమైన సూత్రాలను నాగేశ్వరరావు పంచుకున్నారు. ఈషా కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం"విద్యతో పాటు నైపుణ్యాలు కూడా జీవితంలో విజయానికి ఎంతో అవసరం అనే విషయాన్ని విద్యార్థులకు తెలియ జేయడమే తమ లక్ష్యమని అన్నారు.విద్యార్థులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, కమ్యూనికేషన్, నాయకత్వం, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం వంటి నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఈషా కాలేజ్ ఆఫ్ కామర్స్ చైర్మన్ సుంకసాని గోపిచంద్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో మార్కులు,ర్యాంకుల కన్నా ఉద్యోగ అవకాశాలు పొందాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా ముఖ్యమని ఆయన అన్నారు.తమ కళాశాలలో ఎవరైతే విద్యార్థులు జాయిన్ అయ్యారో వారికి నాణ్యమైన విద్యతో పాటు ఉద్యోగానికి కావలసిన నైపుణ్యాన్ని తమ కళాశాలలో విద్యార్థులకు నేర్పిస్తున్నామని అందులో భాగంగా ఈరోజు మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అనంతరం ఆయనను శాలువా తో సత్కరించి,మెమొంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈషా కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ అనన్య, అకడమిక్ డీన్ క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ చంటిబాబు, కామర్స్ హెచ్ఓడి క్యాలవిన్, సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

● కొరత లేకుండా యూరియా అందిస్తాం. ● అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.



**అవనిగడ్డ,జూలై 2 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విచ్చేసి 875 నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజనులో కూడా రైతులకు ఎలాంటి కొరత లేకుండా యూరియా సరఫరా చేస్తామన్నారు. యూరియా సరఫరాకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన యాప్ విధానంపై ప్రతి రైతు అవగాహన పొంది అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్-నీనో ప్రభావంతో ఈ ఏడాది ఎదురయ్యే పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ఆచార్య ఎన్.జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా ఎప్పటికప్పుడు అందించే సూచనలను రైతులు పాటించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా వెన్నంటి నిలుస్తుందన్నారు. రైతులు ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో రైతుల స్వంత ఆస్థి అయిన పొలం సరిహద్దు రాళ్లపై, పొలం కాగితాలైన పాస్ పుస్తకాలపై గత ముఖ్యమంత్రి తన ఫొటో వేసుకోవటం, భూ సమస్యల పరిష్కారం జటిలం చేస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రవేశపెట్టి రైతులను తీవ్ర భయాందోళనకు గురి చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయటమే కాకుండా, ప్రతి రైతుకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను ప్రభుత్వ రాజముద్రతో అందిస్తూ రైతులకు సంపూర్ణ భరోసా కలిగిస్తోందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి, తహసీల్దార్ బీ.అంకాలు, ఎంపీడీఓ మరియాదేవి, మాజీ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, ఎంపీటీసీ కటికల వసంత్, అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సీఎం గానే ఇంకా జగన్మోహన్ రెడ్డి మిగిలిపోతారు

● రాజకీయ మేధావులు ముసుగులో అసత్య ప్రచారాలు ● అమరావతినీ విస్మరించినందుకే వైసీపీ ప్రతిపక్షంలోకి వెళ్ళింది ● జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి,, ఏపీ ఎమ్మెస్ఎమ్ఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకర్



**విజయవాడ,జూలై 2 (వార్తాప్రభ) :** మాజీ సీఎం గానే ఇంకా జగన్మోహన్ రెడ్డినీ ప్రజలు ఇప్పటికే మర్చిపోయారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపీ ఎమ్మెస్ఎమ్ఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకర్ అన్నారు. గురువారం విజయవాడ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుండి వచ్చినప్పుడల్లా విలేకరుల సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రజలను ఏం మాట్లాడుతున్నారో కూడా అర్థం కాలేని పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. శవ రాజకీయాలకి కేరాఫ్ గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మారిందని విమర్శించారు. ప్రజా సమస్యలపై ఏనాడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి స్పందించలేదన్నారు. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాత్మకమైన సలహాన్ని ప్రభుత్వానికి ఇప్పటివరకు వైసీపీ ఏమాత్రం అందించలేని పరిస్థితిలో ఉందన్నారు. రాజధాని అమరావతిలో శర వేగంగా నిర్మాణాలు జరుగుతుంటే వైసిపి పార్టీ నాయకులు గుండాలతో కలిసి వెళ్లి ఆ ప్రాంతంలో రాజకీయం చేయాలని చూస్తే, రైతులు స్థానిక ప్రజలే వారిని అడ్డుకున్నారని తెలిపారు.

**రాజధానిపై జగన్మోహన్ రెడ్డికి అవగాహన లేదు..** మొదటిగా అమరావతి రాజధాని తాడేపల్లి లోనే నివాసం ఉంటానని మాజీ సీఎం జగన్ చెప్పారు. ఒకసారి వైసీపీకి ప్రజల అధికారం ఇచ్చాక మూడు రాజధానులు అంటూ ఐదు సంవత్సరాలు కాలం గడిపారు. తర్వాత వైసిపి అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలు దాటాక వైజాగ్లో కాపురం ఉంటాను వైజాగ్ లో ఇల్లు కట్టుకున్నాను వైజాగ్ రాజధాని అన్నారు. ఇప్పుడు అధికారం పోయాక మావిగన్ అంటూ మచిలీపట్నం విజయవాడ గుంటూరు అంటూ ప్రజలని మోసం చేస్తున్నారు. రాజధానిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మొదటి నుండి ఒక అవగాహన లేకుండా ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు.

**జనసేన పార్టీపై కుట్రలు పన్నేవారిని ఉపేక్షించేది లేదు..** ప్రస్తుతం జనసేన పార్టీపై కొంతమంది రాజకీయ అవగాహన విశ్లేషకులు రాజకీయ ముసుగులో కొంతమంది యూట్యూబ్ వేదికగా యూట్యూబర్లు కూడా జనసేన పార్టీ పై పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై అసత్య వార్తలు అసత్య ప్రచారాలు చేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యం అనే పేరుతో మాట్లాడలేని బూతులు మాట్లాడి రాజకీయాల్లో ఉన్న కుటుంబ సభ్యులపై కూడా విష ప్రచారం చేయడం దారుణం అన్నారు. ప్రజాస్వామ్యంలో వాక్ స్వాతంత్రం ఉందని వ్యక్తిత్వ హననాలు చేస్తూ విష ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో వైసిపి నాయకులు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రతిపక్ష నాయకులపై ఏవిధంగా మాట్లాడారో ప్రజలందరూ విన్నారని గుర్తు చేశారు. ఆ భాషలను భరించలేక ప్రజలు 151 సీట్లున్న వైసీపీని 11 కి కుదించి బుద్ధి చెప్పారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా సోషల్ జస్టిస్ కన్వీనర్ అజయ్ కుమార్ వర్మ, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి రావుల రాజేంద్రప్రసాద్, మాచవరం ఆంజనేయస్వామి చైర్మన్ సోడిశెట్టి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## వీబీజీ-రాంజీ పథకం గ్రామీణ ఉపాధికి మెరుగైన హామీగా నిలుస్తుంది

● అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ .

● అశ్వారావుపాలెంలో వీబీజీ-రాంజీ పథకం పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే.




**అవనిగడ్డ,జూలై 2 (వార్తాప్రభ) :** నూతన వీబీజీ-రాంజీ పథకం గ్రామీణ ఉపాధికి మెరుగైన హామీగా నిలుస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెంలో వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్గార్ ఆజీవిక మిషన్ గ్రామీణ్ కార్యక్రమ ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పూజలు చేసి పంట బోదులు, మురుగు బోదుల పూడికతీత పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వీబీజీ-రాంజీ పథకం ద్వారా ఉపాధి కార్మికులకు 125 రోజుల పని లభిస్తుందన్నారు. పథకం సిబ్బంది పంట బోదులు, మురుగు బోదులు పూడిక తీయించే పనులను సక్రమంగా చేయించడం ద్వారా రైతులకు మేలు చేయాలని, బాధ్యతాయుతంగా పనులు పర్యవేక్షించి, నిబంధనల ప్రకారం చేయించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి, ఎంపీడీఓ మరియాదేవి, మాజీ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, ఎంపీటీసీ కటికల వసంత్, ఉపాధి పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## వీరవల్లి జడ్పీ హైస్కూల్ లో ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభం..



**హనుమాన్ జంక్షన్, జూలై 2 (వార్తాప్రభ) :** 2026-27 విద్య సంవత్సరం లో బాపులపాడు మండలం వీరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభించటానికి ప్రభుత్వము వారు ఉత్తర్వులు జారీ చేసినందున తరగతులు ప్రారంభమైనట్లు జడ్పీహెచ్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలోని మొదటి మరియు రెండవ సంవత్సరం ఇంటర్ బోధించటానికి ప్రభుత్వము వారు కొత్తగా ఏడుగురు లెక్చరర్స్ ను నియమించారని, విద్యార్థులకు ఉత్తమ విద్య, వాతావరణంతో పాటు నైపుణ్యమైన ఉపాధ్యాయ బోధన, క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం అందించడం జరుగుతుందని అన్నారు. గత విద్యా సంవత్సరంలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆమె తెలిపారు. "నాణ్యమైన విద్య తో ప్రతి విద్యార్థి భవిష్యత్తును ప్రకాశవంతం చేయడమే మా లక్ష్యం" అని అన్నారు. వీరవల్లి పాఠశాల నందు మొదటి సంవత్సరం 2వ సంవత్సరం ప్రవేశాలు ప్రారంభించాము... కావున వీరవల్లి చుట్టు పక్కల గ్రామాల విద్యార్థులు , తల్లిదండ్రులు సమాచారాన్ని తెలుసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇంటర్, మొదటి, ద్వితీయ సంవత్సరం అడ్మిషన్లు పొందాలని ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కోరారు.

## చెన్నూరు పిఎసిఎస్ సిఈఓ గుడిసేవ బ్రహ్మయ్య పదవీ విరమణ



**పెడన,జూలై 2 (వార్తాప్రభ) :** గత 40 సంవత్సరాలుగా రైతులకు సహకార రంగంలో సేవలందించిన గుడిసేవ బ్రహ్మయ్య పదవి విరమణ సన్మాన సభ చెన్నూరులో జరిగింది. ఆయన చెన్నూరు సొసైటీలో కార్య నిర్వహణ అధికారిగా పనిచేస్తూ జూన్ 30 న పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో గ్రామస్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. పి ఎ సి ఎస్ అధ్యక్షుడు ఎర్రంశెట్టి దేవేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నందమూరు సొసైటీ సీఈవో యార్లగడ్డ రామ్మోహన్ రావు గ్రామ మాజి సర్పంచ్ ఎర్రంశెట్టి చంద్రశేఖర్ తదితరులు మాట్లాడుతూ బ్రహ్మయ్య సేవలను ప్రశంసించారు.

# రాజకీయ పార్టీల గుర్తులు లేని గ్రామపంచాయతీ ఎన్నికలు

**విస్సన్నపేట,జూలై 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా నాయకులు సేవా కార్యక్రమాలను చాప కింద నీరులా ప్రారంభించినట్లు సర్వత్రా వినిపిస్తుంది. రాజ్యాంగ స్ఫూర్తితో పంచాయతీ ఎన్నికలు రాజకీయపార్టీల గుర్తులతో సంబంధం లేకుండా జరిగే విషయం ఎంత వాస్తవమైన ఆయా రాజకీయ పార్టీల మద్దతుతో కలిసికట్టుగా గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క అభ్యర్థి అడుగు వేయవలసి ఉంటుంది. రాజకీయ పార్టీ మద్దతు ఎంత ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికల కమిషన్ కేటాయించిన గుర్తులతో ఓటరు దేవుళ్ళ ఆశీస్సులు పొందాలనుకునే అభ్యర్థులు త్రాగునీరు రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు వీటన్నిటిపై అవగాహన కలిగి ఉండవలసి ఉంటుంది. ఇవన్నీ అందరికీ కావలసి ఉన్నందున ఇక్కడ పార్టీ జెండా కాదు పనిచేసే మనిషిగా గుర్తింపు కావాలి అనుకునేవారు లేకపోలేదు.సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ కి పోటీ చేసే అభ్యర్థులకు ప్రతి ఇంటితో ఆత్మీయ అనుబంధాలు ముఖ్యంగా ఒక పరిచయం ముఖ పరిచయం ఎండనక వానకా రేయనకా పగలనకా ఎనీ టైం ఫోన్ చేస్తే స్పందించే వ్యక్తులు రాజకీయాలలో మనం కూడా సాధిస్తారని గత చరిత్ర వర్తమానానికి పరమపద సోపానాలుగా తెలియజేస్తుంది. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్ట ప్రకారం సర్పంచ్ వార్డు మెంబర్ల ఎన్నికలు పార్టీ గుర్తులు మీద జరగవని ప్రతి ఒక్క ఓటరుకు తెలిసిన విషయమే. ఇప్పటికే కొన్ని వార్డులలో బియ్యం ప్యాకెట్లు పంపిణీ ఆసుపత్రి ఖర్చులకు ఆర్థిక వితరణ వివాహాయ శుభకార్యాలకు నిత్యవసర సరుకులు అందజేత విజయదశమి వినాయక



చవితి వంటే పండుకులకు విగ్రహాలు అందజేత అన్నదాన కార్యక్రమాలకు చేయూత మరోవైపు కొందరైతే దీపావళి పండుగకు సామాన్లు తమ వారు అని అనుకున్న వారికి టపాసులు అందజేత ఎవరి ఎత్తులు వాళ్ళు పోల్ మేనేజ్మెంట్ లక్ష్యంగా ముందుకెళ్లటం జరుగుతుంది. ఎన్నికల అథారిటీ అక్షర క్రమంలో అందించే గుర్తులే ప్రామాణకాలుగా నిలుస్తాయి అన్న సమాచారం అందుతుంది . రాజకీయ పరిపక్వత సంపూర్ణంగా లేని రోజులలో 1982 సంవత్సరానికి ముందు కొన్ని గ్రామాలలో ఊరంతా కలిసి ఫలానా వ్యక్తి అయితే మనకు మంచి చేస్తాడు మాటకారి పై అధికారులతో పనులు చేయించగలరు సర్వాంగ సుందరంగా గ్రామాన్ని సరిదిద్దగలిగిన సత్తా ఉన్నవాడు అని నిర్ణయించుకుని పార్టీని చూసి కాదు మనిషిని చూసి ఏకగ్రీవం చేసుకుందామని అన్ని పార్టీల పెద్దలు అందరూ కలిసి కూర్చొని చర్చలు జరిపి ఒక వ్యక్తిని ఫైనల్ గా ఎన్నుకోవడం ఒకే నామినేషన్ వేయటం జరిగేది. ఆ అభ్యర్థి ఎన్నికైనట్లు కౌంటింగ్ రోజు ప్రకటించేవారు. ప్రస్తుత సమకాలీన రాజకీయ సామాజిక ఆర్థిక సాంకేతిక పరిస్థితుల అనుసంధానంతో రాబోయే మండల ప్రజా పరిషత్ గ్రామపంచాయతీ జడ్పిటిసి ఎన్నికలు ఏకగ్రీవంలు అయ్యే పరిస్థితి లేదని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత ప్రస్తుత ప్రతిపక్ష నేత వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు ఇవ్వటంతో అన్ని గ్రామ పంచాయతీలు వార్డులు ఎంపీటీసీలు జడ్పిటిసి తదితర సీట్లకు అభ్యర్థులను తప్పకుండా పోటీలో నిలపవలసి ఉండటంతో సంబంధిత రాజకీయ పార్టీ పెద్దలు గెలుపు గుర్రాల వేటలో ఉన్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం. విన్నర్ రన్నర్లు దైవా దినాలైనా గత వైభవాన్ని పెంచుకునేందుకు వైసిపి పథక రచన చేస్తుంటే అధికార టిడిపి మండలంలో గతంలో తాము గెలుసుకున్న నరసాపురం,మారేమండ, తెల్లదేవరపల్లి గ్రామపంచాయతీ తో పాటు తాము పోగొట్టుకున్న వేమిరెడ్డిపల్లి,కొర్లమండ,కలగర, చంద్రుపట్ల, పుట్రెల, చశీద్రుపట్ల ఎల్తి, విసన్నపేట మేజర్ పంచాయతీ తదితరాలను గెలిచే లక్ష్యంగా పోల్ మేనేజ్మెంట్ లో అపార అనుభవం కలిగిన రాజకీయ చాణిక్యుల స్కెచ్ తో గత అసెంబ్లీ ఎన్నికలలో గెలుపుకు ఉపయోగించిన అస్త్రాలను తమ అంమ్ముల పొద నుండి తీసి సంపూర్ణ విజయం సాధించేందుకు ఎక్కడ తగ్గకుండా తిరిగి ప్రయోగించనున్నారని పలుచోట్ల అనుకుంటున్నారు.

# సంపాదకీయం

## జగన్ మావిగన్... విశాఖ సంగతేంటి ?

విశాఖ మన రాజధాని అని వైసీపీ అధినేత జగన్ గతంలో చెప్పారు. తాను 2024లో మరోసారి గెలిస్తే విశాఖ నుంచే ప్రమాణం చేస్తాను అని కూడా చెప్పారు. విశాఖలో అన్నీ ఉన్నాయి అది సహజసిద్ధమైన రాజధాని అని వైసీపీ నేతలు పలు మార్లు చెప్పుకొచ్చారు. అయితే 2024 ఎన్నికల్లో చేదు ఫలితాలు దక్కిన తరువాత కానీ వైసీపీ నేతలకు తత్వం బోధపడలేదని అంటున్నారు. అందుకే కొన్నాళ్ళ పాటు సైలెంట్ గా ఉండి ఇపుడు దాదాపుగా టీడీపీ రూట్లోనే వెళు న్నారు అని అంటున్నారు. టీడీపీ కూడా అమరావతి రాజధాని అన్నది. విజయవాడ గుంటూరులకు దూరంగా కొత్త నగరం నిర్మించే పనిలో టీడీపీ ఉంది. అయితే వైసీపీ మాత్రం రెడీ మేడ్ గా మావిగన్ అని అంటోంది. అంటే విశాఖకు బదులుగా మావిగన్ తెచ్చినా రెడీ మేడ్ సిటీ విషయంలో మాత్రం వైసీపీ పక్కకు జరగలేదు అన్నది స్పష్టం అవుతోంది. ఇక విశాఖ రాజధాని అన్నారు. బీచ్ రోడ్డులో రుషికొండ మీద టూరిజం రిసార్ట్స్ ని తొలగించి అక్కడ సీఎం క్యాంప్ ఆఫీసు అని నివాసం అని దాని పేరుతో భారీ భవనాలు కట్టారు. నాలుగు వందల కోట్ల రూపాయలు దాని కోసం ఖర్చు చేశారు. విశాఖలో సముద్రం ఉంది, రైల్ రోడ్డు ఎయిర్ కనెక్టివిటీ ఉందని కూడా చెప్పారు. ఉత్తరాంధ్రా వెనకబాటుతనం అంతా పోయేలా విశాఖ క్యాపిటల్ ద్వారా అభివృద్ధి సాగుతుందని కూడా ప్రకటించారు. కానీ ఇపుడు విశాఖను వెనక్కి తీసుకున్నారు. ఆశ పెట్టి తగ్గిపోయారు అని అంటున్నారు. మరి దీని మీద ఉత్తరాంధ్రా వైసీపీ నేతల రియాక్షన్ ఎలా ఉంటుంది అన్నది కూడా చర్చకు వస్తోంది. ాశ్రీంశీ =ముం – మానవ అవయవాల అక్రమ వ్యాపారం.. ప్లాసెంటా స్మగ్లింగ్ కేసు సంచలనం! మా ప్రాంతం బాగుపడొద్దా : ఇక విశాఖ రాజధాని అన్నపుడు మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు వంటి వారు గట్టిగా సమర్ధించారు. మా ప్రాంతం బాగు పడవద్దా అని కూడా ప్రశ్నించారు. మాకు రాజధాని వస్తూంటే టీడీపీ నేతలు అడ్డుకుంటున్నారు అని కూడా విమర్శించారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అలాగే బొత్స సత్యనారాయణ వంటి వారు కూడా విశాఖ రాజధానికి జై కొట్టారు. మరి ఇపుడు వైసీపీ అయితే మావిగన్ అని తన రూట్ మార్చి ప్లేట్ తిప్పేసింది. దాంతో ఈ మాజీ మంత్రులు ఇంకా వైసీపీలోని కీలక నేతలు సీనియర్ నేతలు ఏమంటారు అని ప్రశ్నలు వస్తున్నాయి. అసలైందే కరవు అందుకే : అయితే మైసూర్ పాక్ లో మైసూర్ లేదని సెటైర్ ఉంది. అలాగే విశాఖ రాజధాని అని వైసీపీ నేతలు ఎంత గట్టిగా చెప్పినా మరెంత ఆర్భాటం చేసినా జనాల మద్దతు అయితే ఏ కోశానా లేదని తేలిపోయింది. విశాఖ రాజధాని అన్న తరువాతనే 2023లో ఉత్తరాంధ్రా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగితే ప్రజలు యువత ఉద్యోగులు విద్యావంతులు అంతా కలసి టీడీపీకే ఓటేశారు. ఆ తరువాత 2024లో విశాఖ జిల్లా మొత్తం ఒక్క సీటూ వైసీపీకి లేకుండా చేశారు. ఇంతే కాదు గత అయిదేళ్లలో వైసీపీ విశాఖ రాజధాని అని ఎంతగా చెప్పినా జనాల నుంచి పాజిటివ్ రియాక్షన్ అయితే పెద్దగా రాలేదని గుర్తు చేస్తున్నారు. అందుకే వైసీపీ కూడా తన నిర్ణయం మార్చేసుకుంది అని అంటున్నారు. అయితే చెప్పుకోవడానికి ఈ రీజన్ బాగుంది కానె విశాఖ సహా ఉత్తరాంధ్రా అభివృద్ధి మీద వైసీపీ చిత్తశుద్ధి ఇంతేనా అన్న చర్చ కూడా మరో వైపు సాగుతోంది. మరి వైసీపీ ఏ విధంగా దీని మీద జనాలకు చెప్పుకుంటుందో చూడాల్సి ఉంది.

## జిల్లేపల్లి గ్రామంలో ఘనంగా శ్రీనివాస కళ్యాణం







**చెరుకుపల్లి మండలం జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుమల తిరుపతి దేవస్థానములు శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిన నగరం మండలం జిల్లేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 9వ వార్షికోత్సవం పురస్కరించుకుని జానపాటి లీల వేణుగోపాల్ శర్మ (లీలయ్య ) ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా శ్రీనివాస కళ్యాణ నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీనివాస కళ్యాణాన్ని తిలకించారు. సాయంత్రం ఏడు గంటలకు ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక మరియు సాంస్కృతిక శాఖ ఆర్థిక సౌజన్యంతో విజయవాడ విక్కీ కల్చలర్ అసోసియేషన్ వారు నిర్వహించిన శ్రీ కాళహస్తీశ్వర మహత్యం (భక్త కన్నప్ప) మరియు రామాంజనేయ యుద్ధం వారు సీను నాటక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరింపజేశాయి. దేవరపల్లి శివ నాగేశ్వరరావు, , చావా గోపాలరావు మిరియాల గోపాలకృష్ణమూర్తి, బెల్లంకొండ సాంబశివరావు, కారుమంచి శివరామకృష్ణ ప్రసాద్, అర్చకులు శానం సౌభాగ్యరావు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల నుండి" స్వచ్ఛ రథం" పెనుగంచిప్రోలు గ్రామంలో నే....



**పెనుగంచిప్రోలు, జూ లై 2(వార్త ప్రభ )** "స్వచ్ఛ రథం" గత రెండు రోజుల నుండి పెనుగంచిప్రోలు గ్రామంలో తిరుగుతుంది, ప్రజలు వారి ఇళ్లలో వుండే పాత పుస్తకాలు,పనికిరాని ప్లాస్టిక్ వస్తువులను,పేపర్స్ స్వచ్ఛ రథం నిర్వాహకునికి ఇచ్చి వాటికి సరిపడే నిత్యవసర సరుకులు తీసుకోవచ్చని ఎంపిడిఓ జి శ్రీను మేడం తెలియజేశారు,

## వైద్యులకు నిత్య స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి సి రాయ్

**డాక్టర్ టి. సేవకుమార్ ,ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు**



**గుంటూరు టౌన్ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతదేశంలోని వైద్యులందరికీ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి సి రాయ్ అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరుశాఖ అధ్యక్షులు డాక్టర్ టీ సేవకుమార్ అన్నారు .బుధవారం సాయంత్రం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఐఎంఏ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో సీనియర్ వైద్యులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో డాక్టర్ టీ. సేవకుమార్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. డాక్టర్ బి సి రాయ్ ఒక పేద కుటుంబంలో జన్మించి వైద్యునిగా ,విద్యావేత్తగా రాజనీతిఙ్ఞుడిగా, సంఘసంస్కర్తగా ,స్వాతంత్ర సమరయోధునిగా, వితరణ శీలిగా , బెంగాల్ ముఖ్యమంత్రిగా,పరిపాలన దక్షుడిగా సమాజానికి విశేష సేవలు అందించారన్నారు. నీతి ,నిజాయితీ, నిబద్ధతలే సాధనాలుగా కృషి, పట్టుదలతో అంచలంచెలుగా ఎదిగిన ఆయన జీవిత చరిత్ర నేటి యువతకు ఎంతో ఆదర్శప్రాయం అన్నారు. ఆయన జూలై 1న పుట్టిన తేదీ , మరణించిన తేదీ ఒకటే కావటం యాదృచ్ఛిక మన్నారు .ఆ రోజును కేంద్ర ప్రభుత్వం జాతీయ వైద్యుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు. ఐఎంఏ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ బి సాయికృష్ణ మాట్లాడుతూ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సుదీర్ఘకాలం నుండి వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ చేబ్రోలు విశ్వేశ్వరరావు ,డాక్టర్ పెద్ద శివదేవ ప్రసాద్, డాక్టర్ జి. వేణుగోపాల్ ,డాక్టర్ తన్నీరు వేణుగోపాలరావు ,డాక్టర్ డి. ఉదయ్ కుమార్ లను సన్మానించడం జరుగుతోందన్నారు. సన్మాన గ్రహీత ప్రముఖ యురాలజిస్ట్ డాక్టర్ చేబ్రోలు విశ్వేశ్వర రావు మాట్లాడుతూ క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే ఎవరైనా ఉన్నత స్థితికి ఎదగ గలన్నారు .డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ అఫ్ హెల్త్ సైన్సెస్ మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ తన్నీరు వేణుగోపాలరావు మాట్లాడుతూ హెల్త్ యూనివర్సిటీలో అనేక సంస్కరణలను తీసుకువచ్చేందుకు అవకాశం రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు .నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ డి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలో బోధనాసుపత్రులలో పేదలకు వైద్య సేవలు అందించడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది అన్నారు. డాక్టర్ పెద్ద శివదేవ ప్రసాద్ మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులతో ,బాధలతో తమను ఆశ్రయించిన వారికి వైద్యం చేయడం ఎంతో సంతృప్తినిచ్చింది అన్నారు. డాక్టర్ జీ .వేణుగోపాల్ మాట్లాడుతూ వైద్య సేవలతో పాటు ఐఎంఏ లో రాష్ట్రస్థాయిలో వివిధ పదవులు నిర్వహించడం ద్వారా అనారోగ్య బాధితులకే కాక, వైద్యులకు కూడా సేవలు చేసే అవకాశం రావడం తమ అదృష్టం అన్నారు. తొలుత ప్రముఖ సర్జన్ , అత్యంత సీనియర్ వైద్యులు డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బి సి రాయ్ జీవిత విశేషాలను డాక్టర్ టి సేవ కుమార్ వివరించారు. వైద్యులందరూ డాక్టర్ బి సి రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. సన్మాన గ్రహీతల జీవిత విశేషాలను వారి వారి మిత్రులు చదివి వినిపించారు. ఐఎంఏ గుంటూరు శాఖ కార్యవర్గం, మిత్రులు ఐదుగురు వైద్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐఎంఏ గుంటూరు శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం. శివప్రసాద్ ,సంయుక్త కార్యదర్శి డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి, సన్మాన గ్రహీతల బంధుమిత్రులతో పాటు అధిక సంఖ్యలో ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలంపై

## జులై 7 న విజయవాడలో మహా ధర్నా



**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర వ్యాప్తితంగా నెలకొన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని దశలవారీగా అన్ని జిల్లా మరియు నగర కేంద్రాలలో నెలరోజులుగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా జులై 7వ తేదీన విజయవాడ ధర్నా చౌక్లో మహా ధర్నా చేపట్టి కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ళ సుబ్బరాయుడు అన్నారు. గురువారంఉదయం హనుమాన్ పేటలోని దాసరి భవన్లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం సానిటేషన్ ఇంజినీరింగ్ కార్మికుల విభాగాలను థర్ట్ పార్టీ కాంట్రాక్టర్లకు అప్పచెప్పే విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేసారు. హై కోర్టు ఉత్తర్వులు మేరకు ఒప్పంద మరియు పొరుగు సేవా కార్మికులను పరినెంట్ చేయాలని అన్నారు. 60 సంవత్సరాల నుండి రిటైర్ట్ అయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికిఉద్యోగం కోసం కల్పించాలని డిమాండ్ చేసారు. పలుధఫాలుగా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు అనేక మార్లు కార్మికుల సమస్యల పరిష్కారానికి విన్నవించిననూ ఫలితం శూన్యమని తప్పని పరిస్థితులలో కార్మిక లోకం పోరుబాట పట్టిందని అన్నారు. అందులో భాగంగా జులై 7వ తేదీన విజయవాడ ధర్నా చౌక్లో చేపటిన మహా ధర్నా జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.అనంతరం సమావేశంలో ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మున్సిపల్ కార్మికులకు వర్తింపజేసే విధంగా చూడాలని, పెరుగుతున్న జనాభా ధృష్ట్యా పెట్టుకొని నగరంలో కార్మికుల సంఖ్యను పెంచి, కార్మికులపై పని భారం తగ్గించాని డిమాండ్ చేసారు. గ్రాడ్యుటీ, పీఆర్సీ విడుదల చేసి మధ్యంతర భృతి 30% విడుదల చేయాలని, పర్మినెంట్ కార్మికులకు విడుదల చేయాల్సిన బకాయిలన్నీ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.అనంతరం విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమానవేతనం రూ26వేలు చెల్లించాలని డిమాండ్ చేసారు. జీవో నెంబర్ 25 ప్రకారం ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ 15 లక్షలు, అనారోగ్యంతో మరణించిన కార్మిక కుటుంబాలకు రూ 10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలమి కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి ఔట్సోర్సింగ్ కార్మికుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, స్కూల్ స్వీపర్, వాచ్మెన్లను ఫుల్ టైం కంటెంజెన్సీ వర్కర్స్ గుర్తించి రూ16 వేల గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ డిమాండ్ల సాధనకై జరిగే మహాదర్నాలో కార్మికులు వేలాదిగా పాల్గొవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నగర అధ్యక్షులు కెఆర్ ఆంజనేయులు, విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా.. అనారోగ్య బాధితులకు భరోసాగా సీఎంఆర్ఎఫ్

- విజయవాడ పార్లమెంట్ పరిధి లో రూ.32.40 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎంపీ చిన్ని
- "61 కుటుంబాలకు ఆర్థిక ఊరట!"





**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల కష్టాల్లో ప్రభుత్వం అండగా నిలవాలనే సంకల్పంతో అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నిజమైన ఆపద్బాంధవుడిగా మారిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వైద్య ఖర్చులు భరించలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న సాయం వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపుతోందన్నారు.గురువారం విజయవాడ పార్లమెంట్ పరిధిలోని విజయవాడ తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాలతో పాటు తిరువూరు నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ.32,40,252 విలువ గల61 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ చిన్ని పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరిస్తున్న ఎంపీ చిన్ని మరోసారి ప్రజల ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ"అనారోగ్యం ఒక్క కుటుంబాన్నే కాదనీ,ఆ కుటుంబ ఆర్థిక వ్యవస్థనే కుదేలు చేస్తుందని అలాంటి క్లిష్ట సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద భరోసాగా నిలుస్తోందన్నారు. డబ్బుల్లేవని ఎవరి వైద్య చికిత్స ఆగిపోకూడదన్నదే తమప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ సాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం వారి గడప వరకూ చేరేలా ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తాను" అని స్పష్టం చేశారు.మండలాల వారీగా పంపిణీ చేసిన చెక్కుల వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ మండలంలో 8 మందికి రూ.8,55,118, ఎ.కొండూరు మండలంలో 6 గురికి రూ.3,50,665, గంపలగూడెం మండలంలో 25 మందికి రూ.10,40,232, విస్సన్నపేట మండలంలో 11 మందికి రూ.3,55,619, తిరువూరు మండలంలో 12 మందికి రూ.7,17,618 విలువైన చెక్కులను అందజేశారు. మొత్తంగా 61 మంది లబ్ధిదారులకు రూ.32,40,252 ఆర్థిక సహాయాన్ని అందించారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు భావోద్వేగానికి లోనయ్యారు. క్లిష్ట సమయంలో ప్రభుత్వం అందించిన ఈ సాయం తమకు ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొంటూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల కష్టాన్ని తన బాధగా భావిస్తూ,ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలనే లక్ష్యంతో ఎంపీ కేశినేని చిన్ని నిరంతరం కృషి చేస్తుండటం విజయవాడ పార్లమెంట్ పరిధిలో ప్రజలకు మరింత భరోసాను కల్పిస్తోంది.

## విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులు యాప్ డవలప్మెంట్ రంగంలో తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ అన్నారు. కళాశాల కంప్యూటర్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ సాంకేతిక రంగ సంస్థ ప్రొప్లోర్ టెక్నాలజీస్ సహాకారంతో యుఐ అండ్ యుఎక్స్ డిజైనింగ్ అండ్ యుజీంగ్ ఫ్లూటర్ అంశంపై ఐదు రోజుల పాటు నిర్వహించిన వర్క్షాప్ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో డాక్టర్ శరవణకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ అప్లికేషన్స్ అభివృద్ధి వంటి అంశాలపై మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. తమతమ రంగాల్లో వస్తున్న మార్పులు, అభివృద్ధి, నూతన సాంకేతిక ప్రగతి తదితర అంశాలపై పట్టు సాధించాలని వివరించారు. వాటితో పాటుగా ఆయా రంగాలకు అవసరమైన నైపుణ్యాలను ఇతర అంశాలను పెంపొందించుకున్నపుడు మరిన్ని అవకాశాలను పొందుతారని వివరించారు. యాప్ డిజైనింగ్ నిపుణులు ఎం జ్యోతి, వీ వంశీకృష్ణ తదితరులు వర్క్షాప్ను నిర్వహించారు. కార్యక్రమంలో విభాగాధిపతి వీ నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరులో గుర్రపుడెక్కులు తొలగింపు






**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని బుడమేరు కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు, గుర్రపుడెక్క తొలగింపు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు.గురువారం ఉదయం సర్కిల్-2 పరిధిలోని 30వ డివిజన్ రామకృష్ణపురం వద్ద బుడమేరు కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, గుర్రపుడెక్కను తొలగించేందుకు లాంగ్ ఆర్మ్, ట్రక్సర్, బోట్లను వినియోగిస్తూ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు.వర్షాకాలంలో కాలువల్లో నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పనులు చేపడుతున్నట్లు కమిషనర్ తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, జల మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించడం ద్వారా నీటి ప్రవాహం మెరుగుపడి, వరద ముప్పు తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.నగరంలోని ప్రధాన కాలువలు, డ్రైన్లు, అవుట్ఫాల్ డ్రైన్లలో ఇలాంటి ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను కాలువల్లో వేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నగరవ్యాప్తంగా తాగునీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ





**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగర ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా విజయవాడ నగరపాలక సంస్థ నగరవ్యాప్తంగా తాగునీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు.గురువారం నగరంలోని అన్ని సర్కిళ్లు, డివిజన్ల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థ నుంచి నీటి నమూనాలను సేకరించి రెసిడ్యువల్ క్లోరిన్ (ఆర్సీ) పరీక్షలను నిర్వహించారు. తాగునీటిలో నిర్దేశిత స్థాయిలో క్లోరిన్ ఉండేలా అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ తెలిపారు. తాగునీటి సరఫరా వ్యవస్థలో ఎక్కడైనా క్లోరిన్ స్థాయిలు తక్కువగా ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే అదనపు క్లోరినేషన్ నిర్వహించి తాగునీటి నాణ్యతను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు.తాగునీటి నాణ్యతను పర్యవేక్షించేందుకు నగరవ్యాప్తంగా ఆర్సీ పరీక్షలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, అవసరమైన చోట్ల నీటి నమూనాలను ప్రయోగశాలలకు పంపించి నాణ్యత పరీక్షలు కూడా చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు తాగునీటిని పరిశుభ్రమైన పాత్రల్లో నిల్వ చేసుకోవాలని, నీటి వృథాను నివారించాలని, కమిషనర్ ధ్యానచంద్ర విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్ ప్రత్యేక క్యాంప్.. హెల్ప్ డెస్క్ ఏర్పాటు



**సంగం జూలై 02 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం తహసీల్దార్ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రత్యేక క్యాంపును తహసీల్దార్ సారంగపాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.సంగం గ్రామానికి చెందిన 12 పోలింగ్ బూత్ల బూత్ లెవల్ అధికారులు క్యాంపులో అందుబాటులో ఉండి ఓటర్లకు సేవలు అందించారు.ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేక హెల్ప్డెస్క్ను ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ దరఖాస్తుల నమోదు ఫారాల పరిశీలన చేపట్టారు.అలాగే ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ అవసరమైన సలహాలు సూచనలు అందించారు.ప్రత్యేక క్యాంపును పెద్ద సంఖ్యలో ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ దరఖాస్తుల నమోదును పూర్తి చేసుకున్నారు.ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ అధికారులు బీఎల్ఓలు సమన్వయంతో సేవలు అందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతి అర్హత కలిగిన ఓటరు సద్వినియోగం చేసుకుని అవసరమైన వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజా దర్బార్ తో సమస్యల పరిష్కారం.





**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు, మహ్మద్ అబ్దుల్ ఖాదర్ పశ్చిమ నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని మాజీ కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు, మహ్మద్ అబ్దుల్ ఖాదర్ అన్నారు.. ఎం ఎల్ ఏ సుజన చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ భవానీపురం ,ఎన్డీయే కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు.మాజీ కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు , మహ్మద్ అబ్దుల్ ఖాదర్ కూటమి నేతలతో కలసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు..అనంతరం సమస్యలపై సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్లో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు.. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మహాదేవు అప్పాజీరావు తెలిపారు...ఎం ఆర్ పీ ఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మానికొండ శ్రీధర్ , జనసేన పార్టీ 39 వ డివిజన్ అధ్యక్షుడు ఏలూరు సాయి శరత్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు...

# చేజర్ల లో విబిజి రాంజీ పథకం ప్రారంభోత్సవం

**ఎటువంటి అవకతవకలకు తావు లేదు... ఎంపీడీవో అమర్**
**నాయకులు శ్రామికుల నడుమ పలు పనులకు శ్రీకారం**





**చేజర్ల జూలై 02 (వార్తాప్రభ)** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఇటీవల మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి విబిజి రాంజీ పథకం అనే పేరుతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగినది. ఇందులో భాగంగా గురువారం చేజర్ల మండలంలోని మడపల్లి మరియు చేజర్ల గ్రామపంచాయతీలో విబిజి రాంజీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేజర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి అమర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం ప్రతి ఒక్కరికి ఉంటుందని తెలిపారు. 125 రోజులు పని దినాలు కల్పించినట్లు తెలిపారు. ప్రతి శ్రామికులు ఈ అవకాశాలను ఉపయోగించుకుని ఆర్థికంగా బలోపేతం అవ్వాలని తెలిపారు. సకాలంలో వారి పని దినాలకు సంబంధించిన వేతనాలు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు చొరవతో చాలా త్వరితగతిన శ్రామికులకు అందే విధంగా చర్యలు చేపట్టారని తెలిపారు. చాలా ప్రతిష్టాత్మకంగా విబిజి రాంజీ అనే పథకాన్ని ప్రారంభించి శ్రామికులకు డిజిటలైజేషన్ పద్ధతిలో గతంలో మాదిరిగా ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ పని దినాలు సక్రమంగా జరిగేలా శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన అధికారులు చేజర్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి చేజర్ల సొసైటీ అధ్యక్షులు బూదళ్ళ వీరరాఘవ రెడ్డి టిడిపి సీనియర్ నేత మాజీ ఎంపీపీ రావి పెంచల్ రెడ్డి చేజర్ల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రావి లక్ష్మీ నరసారెడ్డి చేజర్ల మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సోమవరపు హజరత్తయ్య ఏపీఓ బండి వెంకటేశ్వర్లు మరియు శ్రామికులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ షూ మార్టు ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**ప్రతి రోజు 10- 30 % డిస్కౌంట్**



**పెనమలూరు జూలై 2 (వార్త ప్రభ ప్రతినిధి)** పోరంకి సెంటర్ నందున క్యాపిటల్ ప్రక్కన గురువారం నాడు యూనివర్సల్ షూ మార్టును ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ జ్యోతి ప్రజ్వలనా చేసి ఘనంగా ప్రారంభించడం జరిగింది. ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన ఈ షాప్‌ను ప్రముఖులు మరియు వ్యాపారవేత్తల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యం నల్లగట్ల మహేష్ మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన చెప్పులు, సాండల్స్ మరియు ఫుట్‌వేర్ ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించనున్నట్లు తెలిపారు. పురుషులు, మహిళలు మరియు పిల్లల కోసం వివిధ రకాల ఆధునిక డిజైన్ల చెప్పులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి రోజు 10–30%డిస్కౌంట్ కూడా ప్రకటించారు. ఈయొక్క కార్యక్రమంలో వెనిగళ్ల కృష్ణ కుమార్, జొన్నకూటి శ్రీనివాస్, అపర్ణశ్రీ, ప్రసాద్ రావు తదితరులు పాలుగోన్నారు.

## జగన్ 'మావిగన్' నినాదంపై మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు




**మచిలీపట్నం జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన "జగన్ మావిగన్" నినాదంపై రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మచిలీపట్నంలో నిర్వహించిన భారత్ వికాస్ జీ రాం జీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి కొల్లు రవీంద్ర, జగన్‌కు నిలకడలేని మనస్తత్వం ఉందని ఆరోపించారు. 2019 ఎన్నికలకు ముందు అమరావతే రాజధాని అని ప్రకటించి, అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. అందుకే ప్రజలు వైఎస్సార్‌సీపీని 11 అసెంబ్లీ స్థానాలకు పరిమితం చేశారని పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత అయినా జగన్‌లో మార్పు వస్తుందని ఆశించామని, అయితే గత రెండేళ్లలో ఆయన తీరు మరింత ఆందోళనకరంగా మారిందని అన్నారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను గతంలో ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించిన మంత్రి, ఇటీవల అమరావతి పరిరక్షణ సమితి పేరుతో రౌడీలను పంపించారని, ఇప్పుడు "అమరావతి కాదు... మావిగన్ మా నినాదం" అంటూ కొత్త వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శించారు. మూడు రాజధానుల ప్రతిపాదనతో గతంలో రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేశారని, ఇప్పుడు "మావిగన్" వంటి వ్యాఖ్యలతో మళ్లీ పెట్టుబడులను అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కలిగించే ఇటువంటి వ్యాఖ్యలను ప్రజలు ప్రశ్నించాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

## చంద్రగిరిలో అక్రమ మైనింగ్‌పై డిప్యూటీ సీఎం పవన్‌కు ఫిర్యాదు

**ప్రత్యేక విచారణ చేపట్టి అక్రమ తవ్వకాలు**
**అరికట్టాలని దేవర మనోహర్ విజ్ఞప్తి**





**చంద్రగిరి, జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి):** చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ మైనింగ్, గ్రావెల్ తవ్వకాలు, అనుమతులేని క్వారీల నిర్వహణ, అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దేవర మనోహర్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ--పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు వినతిపత్రం సమర్పించారు. చంద్రగిరి, రామచంద్రపురం, చిన్నగొట్టిగల్లు, తిరుపతి రూరల్ మండలాల్లో జరుగుతున్న అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ సహజ సంపద దోపిడీకి గురవుతోందని ఆయన పేర్కొన్నారు. భారీ యంత్రాలతో కొండలు, గుట్టలను తవ్వివేయడం వల్ల భూగర్భ జల వనరులు దెబ్బతింటున్నాయని, వర్షపు నీరు నిల్వ ఉండే సహజ వ్యవస్థ నాశనమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా తవ్వకాలు జరిగిన ప్రాంతాల్లో కొంతమంది ఆక్రమణలు చేసి అనధికారిక లేఅవుట్లు రూపొందించి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అటవీ ప్రాంతాలకు సమీపంలో నివాసాలు పెరగడంతో ఏనుగులు సహా వన్యప్రాణులు జనావాసాల్లోకి ప్రవేశించే ఘటనలు అధికమవుతున్నాయని, దీనివల్ల రైతులు, ప్రజలు నష్టపోతుండగా ప్రభుత్వంపై పరిహార భారం పెరుగుతోందని తెలిపారు. అక్రమ మైనింగ్‌కు గురైన ప్రాంతాలను డ్రోన్ సర్వేలు, జీఐఎస్ మ్యాపింగ్, శాటిలైట్ చిత్రాలు, కృత్రిమ మేధ ఆధారిత పర్యవేక్షణ ద్వారా గుర్తించి శాశ్వత నిఘా ఏర్పాటు చేయాలని దేవర మనోహర్ సూచించారు. అలాగే "హరిత ఆంధ్రప్రదేశ్" లక్ష్యంతో దెబ్బతిన్న ప్రాంతాల్లో మొక్కలు నాటడం, సీడ్ బాల్స్ చల్లడం, విస్తృత అటవీకరణ కార్యక్రమాలు చేపట్టి ప్రకృతి సంపదను పరిరక్షించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కోరారు.

## ఎంసెట్ లో ఉత్తమ ర్యాంకు సాధించిన కానిస్టేబుల్ కుమారుడు



**చేజర్ల జులై 02 (వార్తాప్రభ)** ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి ప్రస్తుతం చేజర్ల కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కనిగంటి శ్రీనివాసులు కుమారుడు కనిగంటి రేవతేంద్రవర్మ కు ఏపీ ఎంసెట్ ఇంజనీరింగ్ లో 85.77 మార్కులతో 2001 ర్యాంకుతో సీటు సాధించాడు. ఎంతో కష్టపడి చదివి తమ కుమారుడు ఈ ర్యాంకుతో సీటు సాధించడం పై రేవతేంద్రవర్మ తండ్రి శ్రీనివాసులు మరియు వారి కుటుంబ సభ్యులు సన్నిహితులు ఎంతో సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలంటే చదువు ఉన్నతంగా చదవాలని సామాజిక పరిజ్ఞానం పెరగాలని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి వాటి గురించి విశదీకరించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు విద్యార్థులు ఇప్పటినుండే మనం ఎలా తయారవ్వాలి ఏ విధంగా భవిష్యత్తులో ముందుకు సాగాలని ఏవిధమైనటువంటి ఉద్యోగాలలో కొనసాగాలి అనేటువంటి నిర్ణయాలను ఇప్పటినుంచే పాటించి ఆ దిశగా వారి చదువులను మలుచుకోవాలని వారు తెలిపారు.

## పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త కుటుంబానికి టీడీపీ అండ

**: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**
**టీడీపీ సభ్యత్వ ప్రమాద భీమా పథకం కింద**
**రూ.10 లక్షల చెక్కుల పంపిణీ**





**గన్నవరం, జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్త కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలవడం తెలుగుదేశం పార్టీ బాధ్యత అని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిడమానూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త దుర్గాప్రసాద్ గరికపాటి అకాల మరణంతో, పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా కింద ఆయన భార్య, నామినీ వరలక్ష్మి గరికపాటికి రూ.5 లక్షల భీమా చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అలాగే ఉంగుటూరు మండలం అత్కూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త రమేష్ సోంగా మృతి చెందడంతో, ఆయన భార్య, నామినీ సరళ సోంగాకు రూ.5 లక్షల ప్రమాద భీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ పార్టీ కోసం సేవలందించిన ప్రతి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో టీడీపీ సభ్యత్వ ప్రమాద భీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో ఈ భీమా సాయం బాధిత కుటుంబాలకు ఎంతో తోడ్పాటునిస్తుందన్నారు. ఈ ఇద్దరితో కలిపి గన్నవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు మొత్తం 13 మంది టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు సభ్యత్వ ప్రమాద భీమా సాయాన్ని అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయకత్వంలో కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకు, వారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు.

## వైభవంగా చిట్టినగర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామివారి 15వ బ్రహ్మోత్సవాలు





**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిచిట్టినగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచలస్థిత శ్రీ వెంకటేశ్వర స్వామివారి 15వ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం మూడవ రోజు కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి నిత్యహోమం, బలిహరణ, మహాశాంతి హోమాలు నిర్వహించి అనంతరం పుష్పయాగాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయ ఇన్‌చార్జి పత్తిపాటి శ్రీధర్ విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం తరఫున ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. భక్తులు వివిధ రకాల పుష్పాలను తీసుకువచ్చి స్వామివారికి సమర్పించగా, వాటితో స్వామివారిని సుందరంగా అలంకరించారు. పుష్పాలంకరణలో స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించిన భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం మహామంగళహారతి నిర్వహించి భక్తులకు హారతులు అందజేశారు. సాయంత్రం నిత్యహోమం, మహాశాంతి హోమం అనంతరం స్వామివారిని చిట్టినగర్ నుండి కోమల విలాస్ సమీపంలోని రామాలయం వరకు మేళతాళాలు, మహిళల కోలాటాలతో వైభవంగా పురవీధుల్లో ఊరేగించారు. మార్గమధ్యంలో భక్తులు తమ ఇళ్ల ఎదుట స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి హారతులు సమర్పించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యదర్శి మరు పిళ్ళా హనుమంతరావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, కోర గంజి భాస్కరరావు, కామాందుల నరసింహారావు, పిల్లా విజయ్, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశాయపేట మున్సిపల్ పాఠశాల సమస్యపై ఎంఈఓకు తల్లిదండ్రుల వినతి.



**మచిలీపట్నం జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం దేశాయపేట మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ)ను కలిసి పాఠశాలలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందించారు. ప్రాథమిక పాఠశాల (1 నుంచి 5వ తరగతి) విద్యార్థులకు మొదటి అంతస్తులో తరగతులు నిర్వహిస్తున్నందున, విరామ సమయంలో పిల్లలు మెట్లపై తోపులాటకు గురై గాయపడుతున్నారని తల్లిదండ్రులు ఎంఈఓ దృష్టికి తీసుకువచ్చారు. చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ గ్రౌండ్ ఫ్లోర్‌లోనే తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమస్యపై స్పందించిన మచిలీపట్నం మండలం సౌత్ ఎంఈఓ శ్రీనివాస్, దేశాయపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎంఈఓ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి ముందుకు రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## సంగంలో నూతన గ్రామీణ ఉపాధి పథకానికి శ్రీకారం

**ప్రారంభించిన ఎంపీడీఓ షాలెట్, టీడీపీ మండల**
**అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి**




**సంగం జూలై 02 (వార్తాప్రభ ప్రతినిధి)** నూతన గ్రామీణ ఉపాధి పథకం వీజీబీ రామ్ జీ అమలులోకి వచ్చిన సందర్భంగా సంగం మండలంలోని సంగం దువ్వూరు గ్రామాల్లో గురువారం పనులను ఘనంగా ప్రారంభించారు. పనులు చేపట్టనున్న ప్రాంతాల్లో ఎంపీడీఓ షాలెట్ టీడీపీ మండల అధ్యక్షుడు బాణా శ్రీనివాసులురెడ్డి సంగం సహకార సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్ కొబ్బరికాయలు కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నూతన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని వారు తెలిపారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు శ్రామికులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు ఉపాధి హామీ సిబ్బంది శ్రామికులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ అడ్డుకున్న స్థానికులు

**దాములూరు ఇసుక రీచ్ వద్ద స్థానికులు ఆందోళన**
**అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం**



**ఇబ్రహీంపట్నం, జులై 02(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని దాములూరు ఇసుక రీచ్ వద్ద ఇసుక రవాణా చేస్తున్న లారీని స్థానికులు అడ్డుకున్నారు. సరైన అనుమతులు లేకుండా, అనుమతి తీసుకున్న ప్రదేశం తో సంబంధం లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని స్థాయినికులు ఆందోళనకు దిగారు. గతంలో కూడా ఇసుకను ఇష్టారాజ్యంగా రవాణా చేస్తుంటే ప్రతిపక్షాల ఆందోళన, స్థానికుల ఫిర్యాదుతో అధికారులు ఇసుక రిచ్ ను నిలిపివేశారు. మళ్లీ గురువారం ప్రారంభం అవ్వడంతో స్థానికులు ఆందోళనకు దిగారు. దాములూరు ఇసుక రిచ్ పై మొదటి నుండి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు తీసుకున్న ప్రదేశంలో కాకుండా వేరే సర్వే నెంబర్లతో ఇసుకను భారీ జెసిబి లతో తవ్వి, లారీలతో రవాణా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇన్ని వివాదాలు వస్తున్న రెవిన్యూ, మైనింగ్ అధికారుల అలసత్వంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసిన స్పందించకపోవడం, రవాణా సహకరించడంతో అధికారుల తీరుపై విమర్శలు చేస్తున్నారు.

## క్వారీ కార్మికుల కుటుంబాలకు కనీస వసతులు కల్పిస్తాం-ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

**గడ్డమణుగు లోయ గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే**



**జి.కొండూరు, జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** :క్వారీ కార్మికుల కుటుంబాలకు కనీస వసతులు కల్పిస్తామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. జి.కొండూరు మండలంలోని గడ్డమణుగు లోయ గ్రామాన్ని గురువారం సందర్శించి కార్మికుల కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి జీవన పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ ప్రాంత సమీపంలో గతంలో నిర్వహించిన కెమికల్ ఫ్యాక్టరీ కారణంగా భూగర్భజలాలు కలుషితమయ్యాయని కార్మికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఇళ్లపట్టాలు ఇవ్వాలని, తాగునీటి సదుపాయాలు కల్పించాలని కోరారు. ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ భూగర్భజలాల కలుషితం గురించి పీసీబీకి లేఖ రాస్తామని, తాగునీటి సమస్య నివారణకు ఆర్వో ప్లాంట్ నిర్మిస్తామన్నారు. అర్హులకు పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తామన్నారు. కార్మికులకు అవసరమైన తాగునీరు, విద్యుత్, రహదారులు, పారిశుద్ధ్యం వంటి కనీస సౌకర్యా లను దశలవారీగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్మికుల పిల్లల విద్య, ఆరోగ్యంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తహశీల్దార్ రిబ్కా రాణి, రెవెన్యూ అధికారులు,ఇతర శాఖల అధికారులు రైతులు, గడ్డమణుగు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి వాటర్ ప్యూరిఫైర్ వితరణ



**ఇబ్రహీంపట్నం, జులై 02 (వార్తా ప్రభ ప్రతినిధి):** అంగన్వాడీ కేంద్రానికి టీడీపీ సీనియర్ నాయకులు 13వ వార్డు కౌన్సిలర్, క్లస్టర్ 009 ఇంచార్జి చనమోలు నారాయణ వాటర్ ప్యూరిఫైర్ ను అందజేశారు చేశారు. ప్యూరిఫైయర్ తో పాటు పిల్లలకు భోజనం చేసేందుకు అవసరమైన ప్లేట్లు, రాసుకోవడానికి పలకలు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యంగా పిల్లలు, మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు నంబూరి ప్రదీప్, 208 బూత్ ఇంచార్జి నల్లమోతు గిరీష్,కె బాబురావు,అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్‌కి ఎంపికైన డా॥ కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు




**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** ఈ నెల 01.07.2026 వ తేదీన బుదవారం నాడు విజయవాడ లోని స్టెల్లా కాలేజీ నందు ఉమ్మడి కృష్ణాజిల్లా బాలబాలికల డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ సెలక్షన్స్ జరిగినవి. అందులో డా॥ కె. కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఘనినీయమైన ఆటను కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైనారని స్కూల్ ప్రిన్సిపల్ పి.లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు బాలికల విభాగంలో ఎ.ఆనవిక రక్ష మరియు బాలుర విభాగంలో అబ్దుల్ తోఫిక్ లు డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ కి ఎంపికైనారు. ఈ విద్యార్థులను మరియు కోచ్ మడక సత్యఅన్వేష్ లను పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో పిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి లు అభినందించారు.

## వాసవి క్లబ్ వనిత విదర్భపురి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు



**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ వనిత విధర్భపురి గుడివాడ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రముఖ డాక్టర్లైన పెరుమాళ్ళ కేశవరావు, సుగుణ అలాగే వారి కుమారులైన సందీప్ కి కోడలైన భవ్యశ్రీని ఎంతో ఘనంగా సత్కరించడం జరిగింది. అలాగే రైస్ హాస్పిటల్స్ అయిన లలికి చీకటి గారిని కూడా వాసవి క్లబ్ వనిత విధర్భపురి వారు ఎంతో ఘనంగా శాలువాతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో తాత రజిని, పాస్టర్ ప్రెసిడెంట్ నూకల శివజ్యోతి, మధులత, తాత పద్మలత, కొత్త జ్యోతి, గ్రేటర్ కమిటీ మెంబర్సు కొలిపర్య విజయలక్ష్మి, బొగ్గరపు పద్మ పద్మావతి, ఇతర కమిటీ సభ్యులు మహిళా వనితలందరూ ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి వాసవి వనిత విదర్భపురి ప్రెసిడెంట్ వేముల అనసూయ, వైస్ ప్రెసిడెంట్ వరద రజిని, దివ్వెల ఉషా రాణి, పెనుగొండ ఝాన్సీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు.. ప్రాణ రక్షకులు



**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** వైద్యులు దైవంతో సమానమని రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రెసిడెంట్ గుళ్ళపల్లి కిరణ్ బాబు తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డా॥ పాలడుగు వెంకటరావు, డా॥ మాగంటి శ్రీనివాస్, డా॥ ఎం.అజయ్ రాజ్, డా॥ సిహెచ్ సుగుణవతి, డా॥ ఎం అనుదీప్, డా॥ పి. ప్రశాంత్ లను బుధవారం సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గండు నరేష్, ముళ్ళపూడి రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కోటిపల్లి బడి పిలుస్తోంది

### –మారెమ్మ తల్లి ఆలయ ఛైర్మన్ టి శ్రీనివాసరావు



**విస్సన్నపేట,జూలై 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రేల గ్రామపంచాయతీ పరిధిలో కోటిపల్లి గ్రామంలో బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మారెమ్మ దేవాలయ ఛైర్మన్ పి శ్రీనివాసరావు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం నుండి అందించే స్కూల్ బ్యాగ్స్ షూస్ యూనిఫామ్ తదితరాలను అందించారు.




ప్రతి నెల ఒకటవ తారీకున రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి సేవా కార్యక్రమం లో భాగంగా గుడివాడ సత్యనారాయణ పురం లోని పుట్టపర్తి సత్య సాయిబాబా వారి మందిరం నందు సుమారు 40 మంది పేద నిరాశ్రయులకు నిత్యావసర సరుకుల కిట్ అంద చేయడం లో భాగంగా అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గుళ్ళపల్లి కిరణ్ బాబు, సెక్రటరీ గండు నరేష్, ఇమ్మడియట్ ప్రెసిడెంట్ యలమంచిలి నాగేశ్వరావు రావు, ముళ్ళపూడి రమణమూర్తి, చిట్నేని సూర్యచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :

## "వీబీజీ రాంజీ కేవలం ఉపాధి పథకం కాదు.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇంజన్"

● గుడివాడ నియోజకవర్గంలో వీబీజీ రాంజీ 125 రోజుల పనులకు ఎమ్మెల్యే రాము శ్రీకారం..

● గుడివాడ నియోజకవర్గంలో 19,037 మందికి వీబీజీ రాంజీ ద్వారా ఉపాధి..





**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం నేటి నుంచి అమలు చేస్తున్న వీబీజీ రాంజీ కేవలం ఉపాధి పథకం కాదనీ.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇంజన్ లాంటిదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అజీవిక మిషన్ గ్రామీణ్" – వీబీజీ రాంజీ కార్యక్రమం గురువారం గుడివాడ నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభమైంది. గుడివాడ రూరల్ మండలం సిద్ధాంతం, గుడ్లవల్లేరు మండల కేంద్రంలో 125 రోజుల పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పూజలు చేసి శ్రీకారం చుట్టారు. అనంతరం శ్రామికులతో కలిసి పంట బోదెల్లోకి దిగి, పలుగు పారా చేతబట్టి స్వయంగా పూడికతీత పనుల్లో పాల్గొన్నారు. అధికారులు పనుల వివరాలను ఎమ్మెల్యేకు వివరించగా, పనుల్లో కీలక సూచనలు చేశారు. ఈ క్రమంలో వీబీజీ రాంజీ ప్రచార కరపత్రాలను శ్రామికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఇరు గ్రామాల్లో కూటమి నేతలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. "జాతీయ ఉపాధి హామీ స్థానంలో శ్రామికులకు మరింత మేలు జరిగేలా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వీబీజీ రాంజీ మిషన్‌ను ప్రవేశపెట్టింది అన్నారు. ఇది గ్రామీణ భారతాన్ని వికసిత్ భారత్‌గా మార్చేందుకు వేసిన మరో ముందడుగన్నారు. ఈ నూతన మిషన్ ద్వారా మన రాష్ట్రంలో ప్రతి శ్రామికుడికి రోజుకు రూ.307 వేతనంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇది శ్రామిక కుటుంబాలకు ఆర్థిక భరోసాతో పాటు సామాజిక భద్రతను కూడా ఇస్తుందనీ ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, గుడివాడ రూరల్ మండలం టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, గుడివాడ గుడ్లవల్లేరు ఎంపిడిఓ లు విష్ణు ప్రసాద్, ఎండి ఇమ్రాన్, సీనియర్ టిడిపి నాయకులు కొసరాజు బాపయ్య చౌదరి, గుడ్లవల్లేరు టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పొట్లూరి రవి, గుడ్లవల్లేరు మండల టిడిపి నాయకులు వల్లభనేని వెంకట్రావు, పెన్నేరు రమేష్, కొడాలి రామరాజు, చేకూరు జగన్ మోహన్ రావు, పల్లభనేని రంగబాబు, బ్యాంక్ ఛైర్మన్ వెనిగళ్ళ నాగేశ్వరరావు, చాపరాల బాలాజీ, చాపరాల రాజా, కోగంటి పెద్దిబోయిన రాజు, వల్లూరుపల్లి వెంకటేశ్వరరావు, కాగిత నరేంద్ర, సుబ్బారావు, గోవాడ శివ, సాయి, శివ, వల్లపునేని సీతారాం మండల పరిషత్ అధికారులు, ఆయా గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాపులపాడు గ్రామం లో వి బి గ్రామ్ జి కార్యక్రమాన్ని ప్రారంభించిన అట్లూరు శ్రీనివాస్



**హనుమాన్ జంక్షన్,జూలై 2 (వార్తాప్రభ) :** భారత ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "వికసిత్ భారత్ -- జి.రామ్ జీ (వి బి గ్రామ్ జి) గ్రామీణ ఉపాధికి కొత్త హామీ" కార్యక్రమం ఈరోజు దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. గ్రామీణ ప్రజలకు ఉపాధి, గౌరవం, అభివృద్ధి అనే మూడు ప్రధాన లక్ష్యాలతో రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారనున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు గౌరవ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలతో ఈరోజు ఉదయం బాపులపాడు గ్రామంలో వికసిత్ భారత్ -- జి.రామ్ జీ (వి బి గ్రామ్ జి) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 125 రోజుల వరకు ఉపాధి హామీ, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, నీటి వనరుల పరిరక్షణ, చెరువులు, కాలువల అభివృద్ధి, గ్రామీణ రహదారుల నిర్మాణం, జీవనోపాధి అవకాశాల విస్తరణ, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించే పనులు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడనున్నాయి. అలాగే గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జి చిన్నాల లక్ష్మీనారాయణ, మండల కార్యనిర్వాహక కార్యదర్శి కర్ర ప్రసాద్ పాల్, యూనిట్ ఇంచార్జి పొట్లూరి ఫణి, వరిగంజి కిషోర్, ఏ పీ ఓ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొలికపూడి చేతుల మీదుగా పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ




**తిరువూరు/అక్కపాలెం,జూలై 2 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం అక్కపాలెం గ్రామంలో రైతులకు పండుగ వాతావరణం నెలకొంది. గ్రామంలోని రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శనివారం ఘనంగా పంపిణీ చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభలో రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే అందజేశారు. – ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ, "గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిదిద్ది, రైతు భూమికి పూర్తి భద్రత కల్పించేందుకే కూటమి ప్రభుత్వం రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు ఇస్తోంది. ఇకపై ఎవరి ఫోటోలు ఉండవు, కేవలం రైతు వివరాలు, భూమి మ్యాప్, క్యూఆర్ కోడ్‌తో కూడిన హై-సెక్యూరిటీ పుస్తకం ఇది" అని తెలిపారు. పాస్ పుస్తకంలో రైతు ఫోటో, ఆధార్, భూమి విస్తీర్ణం, రెవెన్యూ మ్యాప్‌తో పాటు క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే మొత్తం వివరాలు తెలుస్తాయని అధికారులు వివరించారు. రైతుల స్పందన: పట్టాదార్ పాస్ పుస్తకం అందుకున్న అక్కపాలెం రైతులు హర్షం వ్యక్తం చేశారు. "గతంలో తప్పుల తడకగా ఉన్న పుస్తకాలు వచ్చేవి. ఇప్పుడు మా సమక్షంలోనే ఈకేవైసీ చేసి, తప్పులు లేకుండా ఇస్తున్నారు. ఇది మాభూమికి శాశ్వత భరోసా" అని గ్రామ రైతు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాల పంపిణీపై రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో దశలవారీగాలక్షల మందికి పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నారు. ప్రతీ రైతు వద్ద తప్పుల్లేని పాస్ పుస్తకం ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. పాత భూహక్కు పత్రాలను వెనక్కి తీసుకొని కొత్త పుస్తకాలు అందజేశారు. అక్కపాలెం గ్రామంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు చేతుల మీదుగా జరిగిన ఈ పంపిణీ కార్యక్రమం రైతుల్లో నూతన భరోసా నింపింది. "మీ భూమి-మీ హక్కు" అనే నినాదంతో ప్రభుత్వం ఇస్తున్న ఈ పాస్ పుస్తకం రైతన్నకు నిజమైన కానుకగా నిలిచింది.

## ఏపీ ఈఏపీ సెట్‌లో వికాస్ విద్యార్థుల ప్రతిభ

● ఆశీస్సులు అందించిన వికాస్ విద్యా సంస్థల అధినేత నర్సిరెడ్డి నరెడ్ల



**విస్సన్నపేట,జూలై 2 (వార్తాప్రభ) :** స్థానిక వికాస్ జూనియర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు ఏపీ ఈఏపీ సెట్-2026 ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి వికాస్ విద్యా సంస్థ అధినేత నరేంద్ర నర్సిరెడ్డి ప్రత్యేక ఆశీస్సులు అందించారు. ఇంజనీరింగ్ విభాగంలో ఎన్ హరి ప్రవీణ్ ( 6523) ర్యాంకు,ఎ చరణ్ (13425), కె అనూష (17703), ఎ రిషిత (19634), ఎస్ వెంకట మణికంఠ ( 20754) కె త్రిశాంత్ (21504) ర్యాంకులను సాధించారని పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి క్రమశిక్షణ, తల్లిదండ్రుల సహాయ సహకారాలు, అధ్యాపకుల అత్యుత్తమ బోధన వీటన్నిటి ఒక ఫలితంగా అద్భుత విజయాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కు ఆయన అభినందనలు తెలియజేశారు.

## VBG-RAM-Gతో గ్రామీణాభివృద్ధికి కొత్త ఉత్సాహం

● లింగారెడ్డి పాలెం మాజీ సర్పంచ్ యర్రం శెట్టి శ్రీ దుర్గ

● ఏడాదికి 125 రోజుల ఉపాధి హామీ పనిని లింగారెడ్డి పాలెం లో ప్రారంభించిన శ్రీ దుర్గ



**కోడూరు, జూలై 2 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న VBG-RAM-G -- వికసిత్ భారత్ -- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ)" పథకాన్ని గురువారం లింగారెడ్డి పాలెం గ్రామంలో లింగారెడ్డి పాలెం మాజీ సర్పంచ్ య ర్రంశెట్టి శ్రీ దుర్గా, ఎంపీటీసీ దాసరి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ టీడీపీ అధ్యక్షులు కడవకల్లు నాంచారయ్య , దాసరి నాగ త్రాసు,ఉపాధి శ్రామికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యర్రం శెట్టి శ్రీ దుర్గ మాట్లాడుతూ గ్రామీణ కుటుంబాలకు ఏడాదికి 125 రోజుల ఉపాధి హామీ కల్పించే ఈ పథకం గ్రామీణ ప్రజలకు మరింత భరోసా కల్పిస్తుందని తెలిపారు. నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, జీవనోపాధి అవకాశాల పెంపు, పచ్చదనం విస్తరణకు ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు.

## ఇంటర్ డిస్టిక్ బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్‌కు గుడివాడ మాంటిస్సోరి విద్యార్థులు..



**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** ఈనెల 1-7-2006 వ తేదీన బుధవారం నాడు విజయవాడ స్టెల్లా కాలేజ్ యందు జరిగిన ఉమ్మడి కృష్ణ జిల్లా యూత్ బాస్కెట్బాల్ ఎంపికలు జరిగినవి బాలురు విభాగంలో మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ గుడివాడకు చెందిన విద్యార్థులు ఎంపిక రావడం జరిగింది ఎంపికైన విద్యార్థుల పేర్లు జి. రాకేష్ వీర మాధవ్ ఎం. శివ వీరు ఇరువురు ఈనెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు విజయవాడ నందు జరిగే తొమ్మిదవ ఆంధ్రప్రదేశ్ యూత్ ఇంటర్ డిస్టిక్ బాస్కెట్బాల్ పోటీలలో కృష్ణా జిల్లా తరపున పాల్గొనదురు ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాంటిసోరి మహిళా సంఘం కార్యవర్గ సభ్యులు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుని గొల్లపల్లి పద్మావతి లు అభినందిస్తూ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులైన గోవాడ శ్రీనివాసరావు, మడక అన్వేష్ మరియు ఎంపికైన విద్యార్థులను తమ అభినందనలు తెలియజేయడమైనది.

## "బాల గేయ బ్రహ్మ" బిరుదు గద్వాల సోమన్నకు ప్రదానం



**కర్నూలు, జూలై 2 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్నకు "బాల గేయ బ్రహ్మ" బిరుదు వరించింది. సంగీత సాహిత్య సాంస్కృతిక సంస్థ, హైదరాబాద్ వారు జూలై 5,2026న, హైదరాబాద్ లో పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ చేతులు మీదుగా ప్రదానం చేయనున్నారని కవి గద్వాల సోమన్న ఓ ప్రకటనలో తెలిపారు. అనతి కాల వ్యవధిలో శతక (100)పుస్తకాలు ముద్రించినందుకు, వారి విశేష కృషికి గాను ఈ బిరుదు ఇస్తున్నారు. ప్రతిష్ఠాత్మకమైన "బాల గేయ బ్రహ్మ" అవార్డు కు ఎంపికైన సోమన్నను తోటి ఉపాధ్యాయులు,శ్రేయోభిలాషులు అభినందించారు.

## ఎస్ ఐ ఆర్ ను పర్యవేక్షించిన ఎంపీపీ గద్దల మల్లయ్య



**విస్సన్నపేట,జూలై 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఎంపీపీ గద్దల మల్లయ్య ఎస్ఐఆర్ నందు విధులు నిర్వహిస్తున్న బి ఎల్ ఓ మరియు బిఎల్ఎ ల పనితీరును పర్యవేక్షించారు. స్థానిక ప్రాంతం నుండి అత్తింటికి తరలి వెళ్లిన ఆడపడుచుల ఓట్లు బదిలీ, అదే సమయంలో పక్క ప్రాంతాల నుండి అత్తవారి ఇంటికి స్థానిక మండలంలోని గ్రామాలకు తరలి వచ్చిన ఆడపడుచుల ఓట్లు చేర్పు చనిపోయిన వారి ఓట్లు తొలగింపు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల ఓట్లు చేర్పులు తదితర విషయాల గురించి సమగ్రంగా ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అసిస్టెంట్ మాధవ పాల్గొన్నారు.

## తిరువూరులో డెంగ్యూ మాసోత్సవ ర్యాలీ




**తిరువూరు టౌన్,జూలై 2 (వార్తాప్రభ) :** స్థానిక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్సి) ఆధ్వర్యంలో గురువారం డెంగ్యూ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహించినట్లు యూపీహెచ్సి ఇన్చార్జి వైద్యాధికారిణి డాక్టర్ జె. సాయి భవ్య సుధ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ దోమలు నిల్వ ఉన్న నీటిలో వృద్ధి చెందుతాయని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కూలర్లు, పూల కుండీలు, పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వారానికి ఒకసారి వాటిని శుభ్రం చేయాలని వివరించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్.కె. బాబావలి, హెల్త్ సూపర్వైజర్ కె. రవి, హెల్త్ విజిటర్ శ్యామల, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నందిగామ,జూలై 2 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సర్ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా బుధవారం నందిగామ శివారు అనాసాగరం, డివిఆర్ కాలనీ (104 బూత్ )విచ్చేసి జరుగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీఓ , మున్సిపల్ కమీషనర్ లోవ రాజు, బి ఎల్ ఓ పాపట్ల కృష్ణ, బి ఎల్ ఎ దుగ్గిదేవి గోపి కృష్ణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు. 104 బూత్ నందు బాగా జరుగుతుంది అని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు

# శ్రమ జీవుల ఉపాధికి సరికొత్త భరోసా....

- వీబీ జీ రామ్ జీతో గ్రామీణ కుటుంబాల జీవనోపాధికి భద్రత
- మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో పెద్ద ముందడుగు
- 100 రోజుల పని పరిమితిని 125 రోజులకు పెంపు
- వేతనం రూ.307 నుంచి రూ. 312కు పెంచుతూ ఆర్థిక చేయూత
- -జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు





**జి.కొండూరు,జూలై 2 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్–2047 దార్శనికతకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సరికొత్తగా రూపుదిద్దుకుంటు న్నాయని, ఇందులో భాగంగా అమల్లోకి వచ్చిన వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ – గ్రామీ–ణ్)తో శ్రమజీవుల ఉపాధికి సరికొత్త భరోసా లభిస్తుంద ని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. జి.కొండూరు మండల పరిధిలోని చెవుటూరు గ్రామ శివారులో జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో జరిగిన వీబీ జీ రామ్ జీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు బండ్ల వాగు ఫీడర్ ఛానల్ అభివృద్ధి పనులను ప్రారంభించా రు. అనంతరం జి.కొండూరు కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ,స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవం–గం ముక్కావారిపల్లెలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్న కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామీణ కుటుంబాల ఆర్థికాభివృద్ధి, జీవనోపాధి భద్రత, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వీబీ జీ రామ్ జీ పథకం దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో అవసరాలను గుర్తించి, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా ఉపాధి హామీ పనిదినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడంతో పాటు రోజువారీ వేతనాన్ని రూ.307 నుంచి రూ.312కు పెంచడం ద్వారా గ్రామీణ శ్రామిక కుటుంబాలకు అదనపు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు భూగర్భ జలాల పెంపునకు కూడా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నా రు. సమాజానికి, గ్రామానికి, శ్రామికులకు కూడా ఈ పథకం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందన్నా రు. అర్హులైన వారికి జాబ్ కార్డులు అందించడం తో పాటు పూర్తిస్థాయిలో వేతనం లభించేలా పనులు చేపట్టి, అవి జరిగేలా చూడనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

**గ్రామీణ భారతం.. ఆర్థికంగా బలోపేతం - ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు..** వీబీ జీ రామ్ జీ పథకంతో గ్రామణ భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, శ్రామికుల కు సుస్థిర ఉపాధితో పాటు బహుళ ప్రయోజనాల మౌలిక వసతుల అభివృద్ధికి వీలవుతుందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. శ్రామికుల కు మంచి ఉపాధి కల్పించడంతో పాటు గ్రామీణ డొంక రోడ్లు, కాలువలు, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులను ప్రాధాన్యత ఆధారంగా చేపట్టి గ్రామాలను స్వయం సమృద్ధి దిశగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ, డ్వామా పీడీ ఎ.రాము, ఏపీడీ (విజయవాడ) శ్రీనివాస్, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమర్, ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్,తహశీల్దార్ రిబ్కా రాణి, ప్లాంటేషన్ సూపర్వైజర్ ఎస్.కాంతయ్య, మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్. సూరిబాబు, ఏ పి వొ భాస్కర్,కూటమి నాయకులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది,శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శాశ్వత భరోసా కల్పించడమే రీ సర్వే

● రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు ● పినపాకలో రైతులకు పాసుబుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు





**జి.కొండూరు,జూలై 2 (వార్తాప్రభ) :** రైతులకు శాశ్వత భరోసా కల్పించడంకోసం ప్రభుత్వం రీ సర్వే చేపట్టి రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు. నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్ర మం గురువారం జి.కొండూరు మండలంలోని పినపాక గ్రామంలో తహశీల్దార్ రిబ్కా రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు 373మంది రైతులకు పట్టాదారుపాస్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ హక్కులను సంపూర్ణంగా పరిరక్షించడమే లక్ష్యంగా రీసర్వే పూర్తయిన గ్రామాల్లో నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తోందన్నా రు. రీసర్వే ద్వారా భూముల సరిహద్దులు, సర్వే వివరాలు, యాజమాన్య హక్కులను స్పష్టంగా నమోదు చేయడం వల్ల భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వివరించారు. భవిష్యత్తులో రైతులు తమ భూములకు సంబంధించిన హక్కులను నిరూపించుకోవడం లో ఈ పాసుపుస్తకాలు కీలక ఆధారాలుగా నిలుస్తాయన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని పేర్కొన్న ఎమ్మెల్యే, భూ రికార్డుల ప్రక్షాళనతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రెవెన్యూ సేవలను సులభతరం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**ఉపాధి పనుల వల్ల వ్యవసాయ కూలీలు భర్తతో రైతుల ఇబ్బంది పడుతున్నారు:** ఉపాధి హామీ పథకం పనుల వల్ల కూలీలు దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ అన్నారు. ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేస్తే బాగుంటు ందని పేర్కొన్నారు. ఇది కేంద్రం తీసుకోవాల్సిన నిర్ణయమని అన్నారు.

**విభజింపబడిన ఆంధ్రప్రదేశ్ కి అమరావతి రాజధాని చేస్తానని జగన్ స్వయంగా చెప్పారు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి ని రాజధాని చేస్తానని జగన్మోహన్ రెడ్డి అప్పట్లో ఎమ్మెల్యేలు అందరికీ చెప్పాడని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలో ఎక్కడా లేనివిధం గా మూడు రాజధానులు అంటూ ప్రజలను మభ్య పెట్టారని, ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పంథా లేవనెత్తాడని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ విమర్శించారు. ఇప్పటికే 33 వేల ఎకరాలకు పైగా భూమి సేకరించి 50 వేల కోట్లు ఖర్చుతో అమరావతిలో పనులు జరుగుతున్నాయని, లక్షల కోట్లతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపిస్తున్నారని తెలియజేశారు. రానున్న 25 సంవత్సరాలలో మైలవరం ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

**రాజధాని మావిగన్ అంటున్న జగన్ కు వైసీపీ నేతలు ఎదురు తిరగాలి :** ఏపి రాజధాని మావిగన్ అంటున్న జగన్ కు వైసీపీ నేతలు ఎదురు తిర గాలని పిలుపునిచ్చా రు. 2029 ఎన్నికల్లో అమరావతి వర్సెస్ మావిగన్ ఏదో ప్రజలు తేల్చుకోవాలన్నారు. నియోజకవర్గాలు పెరుగుతున్నాయని, వైసీపీ నేతలు వైఖరి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

**జగన్ పచ్చి మోసగాడు :** జగన్ పచ్చి మోసగాడని సొంత బాబాయిని హత్య చేయించాడని, ముఖ్యమంత్రి అయిన వెంటనే తల్లిని చెల్లిని పక్కన పెట్టిన వాడు ప్రజలకు ఏమి చేస్తాడని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ప్రశ్నించారు. జగన్ కు సైకో లక్షణాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని, జనసేన పార్టీ మైలవరం నియోజక వర్గ ఇంచార్జ్ అక్కల గాంధీ, టీడీపీ మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు,లంక నాగేశ్వరరావు, ఏ ఎం సి మాజీ చైర్మన్ వి వి నరసింహారావు,మండల పార్టీ మాజీ అధ్యక్షులు పి.రవి కుమార్ (వెంకయ్య ), డిప్యూటీ తాహశీల్దార్ ఎం.విజయ్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, పినపాక గ్రామ ప్రత్యేక అధికారి షేక్.షీమా బేగం,వీఆర్వో లు లాజరు, సింహాద్రి, గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్యామ్, కూటమి నాయకులు పటాపంచల నరసింహా రావు,గరిమెళ్ల గోపాలరావు, గ్రామస్తు లు పాల్గొన్నారు.

## వి బి జి రామ్ జి ఇనాగరేషన్



**విస్సన్నపేట,జూలై 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉఫాది హామీ పథకం జూన్ నెల చివరి తేదీతో ముగియటంతో జులై మొదటి తేదీ నుండి వి బి జి రాంజీ కార్యక్రమం ప్రారంభోత్సవం జరిగినట్లు ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు. పథకం ప్రారంభోత్సవ సంబరాలలో భాగంగా తిరుపతి లో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాతీయ స్థాయి ప్రారంభోత్సవ ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆ సంబరాలలో భాగంగా మండలంలోని గ్రామ పంచాయతీలలో గ్రామ పెద్దలు. ప్రజా సేవకులు. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు,పంచాయతీ సెక్రటరీ లు, ఉఫాది హామీ సిబ్బంది తదితరులు పలు పనులను ప్రారంభోత్సవశీ మండల వ్యాప్తంగా నిర్వహించినట్లు ఎంపీడీవో చెప్పారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాసరావు నెక్కలపు, ఏపీవో రామారావు, ఎఫ్ఏ లు, టి ఏ లు తదితరులు పాల్గొన్నారు

## భారతీయ క్రైస్తవ దినోత్సవానికి అధికారిక గుర్తింపు ఇవ్వాలి - యూసీపీఐసీ డిమాండ్



**విజయవాడ, జూలై 2 (వార్తాప్రభ) :** భారతీయ క్రైస్తవ దినోత్సవం సందర్భంగా యునైటెడ్ క్రిస్టియన్ ప్రొటెక్షన్ ఇండియా కౌన్సిల్ (యూసీపీఐసీ) ఆధ్వర్యంలో గురువారం విజయవాడలోని ఓ స్థానిక హోటల్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూసీపీఐసీ జాతీయ అధ్యక్షుడు, వ్యవస్థాపకుడు కోలా ప్రసాద్ మాట్లాడుతూ, క్రీస్తు శకం 52వ సంవత్సరంలో అపొస్తలుడు తోమా భారతదేశానికి వచ్చి సువార్తను ప్రకటించడం ద్వారా దేశంలో క్రైస్తవ విశ్వాసానికి పునాది పడిందని తెలిపారు. ఆ చారిత్రక సందర్భాన్ని గుర్తిస్తూ ప్రతి సంవత్సరం జూలై 3న భారతీయ క్రైస్తవ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారతీయ క్రైస్తవ దినోత్సవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారిక గుర్తింపు ఇవ్వడంతో పాటు, క్రిస్మస్, ఈస్టర్ పర్వదినాల మాదిరిగానే జూలై 3ను కూడా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా పాస్టర్ల గౌరవ వేతనాన్ని రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని, శిథిలావస్థలో ఉన్న ప్రార్థనా మందిరాల మరమ్మతులకు రూ.3 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయాలని కోరారు. దేశంలోని పలు ప్రాంతాల్లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం రిటైర్డ్ డీఐజీ, డీజీపీ స్థాయి అధికారులతో పాటు అన్ని మతాల పెద్దలు సభ్యులుగా ఉండే పీస్ కమిటీని ఏర్పాటు చేసి ఘటనలపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను పరిరక్షిస్తూ క్రైస్తవులకు పూర్తి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో స్పందన మాసపత్రిక సంపాదకుడు డాక్టర్ దేవ దండల, లూథరన్ చర్చి ప్రతినిధి రెవరెండ్ అరుణ్ కుమార్, సీఎస్ఐ చర్చి ప్రతినిధి రెవరెండ్ కరుణానిధి, మన్నా చర్చి ప్రతినిధి రెవరెండ్ జంగం ఏషయా, పాస్టర్లు బీరా రాజు, బి. రవికాంత్తో పాటు వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు, పాస్టర్లు పాల్గొన్నారు.

## జంట హత్యల బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పరామర్శ...

-ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా...



**కృత్తివెన్ను,జూలై 2 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెంలో ఇటీవల జరిగిన మామ––అల్లుళ్లు సుబ్బయ్య, అయ్యప్ప జంట హత్యల బాధిత కుటుంబాలను పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం పరామర్శించారు. ఈ సంఘటనకు సంబంధించి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఇంటి పెద్దలను కోల్పోవడం చాలా బాధాకరమని, బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. దర్యాప్తు పూర్తి పారదర్శకంగా జరుగుతుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కృత్తివెన్ను మండల కూటమి నాయకులు పాల్గొన్నారు....

## సాయి కిరణ్ ను అభినందించిన కృత్తివెన్ను జనసేన నాయకులు....



**కృతివెన్ను,జూలై 2 (వార్తాప్రభ) :** లక్ష్మీపురం గ్రామానికి సంబంధించిన ఇంటికి సాయికిరణ్ కి ఇటీవల జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో సమాచార సేకరణ కమిటీలో సభ్యుడిగా నియమితుడైనందుకు క్రియాశీల సభ్యుడు పులగం యుగంధర్ కృత్తివెన్ను పార్టీ కార్య మండల జనసేన పార్టీ కార్యదర్శి కొప్పినేని ఆదిశేషు మచిలీపట్నం ఆర్ కె ఫంక్షన్ హాల్ నందు కలిసి అభినందనలు తెలియజేశారు. ఇదే విధంగా పార్టీ ఆయన సేవలను గుర్తించి మరిన్ని ఉన్నత పదవులకు ఆయనకు ఇచ్చి ఆయన సేవలను పార్టీ వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ కార్యకర్తలు పార్టీకి సమాజానికి సేవ చేసిన వారినీ జనసేన పార్టీ గుర్తిస్తుందని తెలియజేశారు.

## స్థిరమైన జీవనోపాధి వికసిత్ భారత్- జి రామ్ జి లక్ష్యం -శాసనసభ్యులు కాగిత ప్రసాద్..



**కృత్తివెన్ను,జూలై 2 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతాల్లోని వలసలను నివారించి స్థిరమైన జీవనోపాధిని కల్పించడం వికసిత్ భారత్ జి రామ్ జి ముఖ్య లక్ష్యశీ మని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. బంటుమిల్లి మండలం ముంజులూరు గ్రామంలో వికసిత్ భారత్ – జి రామ్ జి కార్యక్రమన్ని కూటమి నాయకులతో కలిసి ప్రార ంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ. ఈ కొత్త వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్, గ్రామీణ్ ఉపాధి చట్టం ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి 100 రోజుల బదులు 125 రోజుల హామీ ఉపాధి కలుగుతుందన్నారు. ఈ పథకం కింద పంచాయతీలు రోడ్లు నిర్మించడం, నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం వంటి పనులను అమలు చేస్తారని. స్థిరమైన జీవనోపాధి వైపు గ్రామీణ భారత్ ను నడిపించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. గ్రామసభల ద్వారా ప్రజల భాగస్వామ్యం, ఉపాధి అవకాశాలు, వికసిత్ భారత్ దిశగా గ్రామాల రూపాంతరం స్పష్టంగా కనిపిస్తోందిఅని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు....

## స్థిరమైన జీవనోపాధి వైపు గ్రామీణ భారత్.. పిఏసిఎస్ చైర్మన్ కూనసాని నాగబాబు....



**కృత్తివెన్ను,జూలై 2 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం సీతనపల్లి పంచాయతీ లో సంఘమూడి సీతనపల్లి గ్రామంలో వికసిత్ భారత్ – జి రామ్ జి కార్యక్రమంలో పాల్గున్న కొమ్మలపూడి పిఏసిఎస్ చైర్మన్ కూనసాని నాగబాబు కొమ్మలపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు అశోక చక్రవర్తి కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మలపూడి పిఏసిఎస్ చైర్మన్ నాగబాబు మాట్లాడుతూ . ఈ కొత్త వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్, గ్రామీణ్ ఉపాధి చట్టం ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి 100 రోజుల బదులు 125 రోజుల హామీ ఉపాధి కలుగుతుంది అని నాగబా బు అన్నారు. ఈ పథకం కింద పంచాయతీలు రోడ్లు నిర్మించడం, నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం వంటి పనులను అమలు చేస్తారని. స్థిరమైన జీవనోపాధి వైపు గ్రామీణ భారత్ ను నడిపించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం అని గ్రామసభల ద్వారా ప్రజల భాగస్వామ్యం, ఉపాధి అవకాశాలు, వికసిత్ భారత్ దిశగా గ్రామాల రూపాంతరం స్పష్టంగా కనిపిస్తోందిఅని తెలియజే సారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ వీర అభిమాని కోట రామారావు గుండె నొప్పి తో మృతి

ఘనంగా నివాళ్లులు అర్పించిన దేశం నాయకులు




**పెనుగంచిప్రోలు, జూలై 2 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ వీర అభిమాని, ఎస్ సి సెల్ నాయకులు కోట. రామారావు బుధవారం సాయంత్రం గుండె నొప్పి రావడం తో ఆసుపత్రి కీ తీసుకోని వెళ్లగా అప్పటి కే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. విషయం తెలియగానే తెలుగు దేశం పార్టీ నాయకులు రామారావు మృత దేహాశీ వద్ద కు వచ్చి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామారావు మృతి చెందడం చాలా బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. నివాళ్లులు అర్పించిన వారు పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ, శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ మాజీ చైర్మన్లు వాసిరెడ్డి బేనార్జీ, లగడపాటి. వెంకటేశ్వర్లు లగడపాటి ప్రవీణ్,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు,నల్లపునేని కొండ, పెనుగంచిప్రోలు మండల ప్రెస్ క్లబ్ కార్యదర్శి. బోళ్ల రవికుమార్, వేల్పుల అజయ్ కుమార్,సూరం పల్లి ప్రతాప్, తదితరులు కోట రామారా వు ఘనంగా నివాళులు అర్పించి సంతాపం తెలిపి,,వారి కుటుంభానికి సానుభూతి తెలియ జేశారు..

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188